MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

సంపుటి : 21 సంచిక: 9 రంగారెడ్డి మే 2023 పేజీలు : 36 వెల : రూ. 10/-

## నేపాల్‌లో ఏపిమాస్ ప్రతినిధివర్గం !




ఖట్మండులో జరిగిన ఏఇఐఎన్ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న శ్రీ సి ఎస్ రెడ్డి, శ్రీమతి కళామణి, శ్రీ గోపాలరాజు, శ్రీ శ్రీను ప్రభృతులు

## ఆత్మీయ స్వాగతం !



తెలంగాణా సి డి ఎం ఏ డాక్టర్ సత్యనారాయణకు శ్రీ సిఎస్ ఆహ్వానం



నిర్మల్ కలెక్టర్‌తో శ్రీ సి ఎస్ బృందం



వరంగల్లులో 'సహవికాస' అధ్వర్యంలో జరిగిన మహిళా పొదుపు సహకార సంఘాల (డబ్ల్యు టి సి ల) సదస్సులో ఒక దృశ్యం



ఐఐఎంఆర్ తో ఏపిమాస్ ఒప్పందం

## చిరుధాన్యాల మహోత్సవం






రాయచోటిలో , అనంతపురం జిల్లా రాళ్ళపల్లిలో ...

NABARD

నాబార్డ్ సౌజన్యంతో ....

# భూమి, నీటి సంరక్షణ మరియు యాజమాన్యం

**భూమిలో సారం ... మొలకకు ఆధారం**

**కీలక దశలో అందే నీరే పెరిగే పంటకు జీవం**

## చేపట్టే పనులు




NABARD

# మహిళా సాధికారత

సంపుటి 21 సంచిక 9




సంపాదకీయం

## సమస్యలు !

పది వేల ఎఫ్ పి ఓలను లేదా ఎఫ్ పి సి లను ఏర్పాటుచేసి, రైతు ఆదాయం రెట్టింపయ్యేలా చూసి, రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపాలన్నది భారత ప్రభుత్వ ఆకాంక్ష . తప్పక స్వాగతించవలసిన, అభినందించవలసిన, సహకరించవలసిన ఎంతో మంచి ఆశయం. సరే, ఆ ఆకాంక్షకు కార్యరూపం యిస్తూ, సంఖ్యాపరంగా ఎఫ్ పి ఓల ఏర్పాటును ఆగమేఘాలమీద నిర్దేశిత లక్ష్యానికి లాక్కెడుతున్నారు. అదీ మంచిదే అనుకుందాం, అసలంటూ ఒక వ్యవస్థ ఏర్పడుతుంది కాబట్టి. కాని, ఆ తర్వాత ఆ ఎఫ్ పి ఓల స్థితిగతులేమిటో, తగిన మౌలిక వనరులు వున్నాయో లేదో, ఎక్కడవేసిన గొంగడి అక్కడే అంటూ వుంటున్నాయా, ముందడుగువేసే అవకాశాలు తగినంతగా వున్నాయా, కొరవడ్డాయా, ఆశలు రేకెత్తించే ఈ ప్రాజెక్ట్‌కు సహభాగస్వాముల తోడ్పాటు అందుతున్నదా లేదా , క్షేత్రస్థాయిలో పరిస్థితి వీటి ప్రగతి గమనానికి సానుకూలమా, ప్రతికూలమా మొదలైన అంశాలను పట్టించుకోకుండా, అంతటా  అంతా బాగున్నది, ముందడుగులెన్నెన్నో పడుతున్నాయి అనుకుంటే అది వివేకమనిపించుకోదు. నిజానికి ఎఫ్ పి ఓలు కాని, క్షేత్రస్థాయిలో వాటిని ప్రోత్సహించే సి బి బి ఓలు కాని ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఆచరణలో, అమలులో ఎన్నో ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి.  కేంద్ర ప్రభుత్వం రైతులకోసం అమలుచేస్తున్న వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందడానికి ఎఫ్ పి ఓలకు లేదా ఎఫ్ పి సి లకు అవకాశం వుండడంలేదు, కారణం వాటికి సహకార సంఘాలు లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలతో సమాన స్థాయి లేకపోవడం. అందువల్ల ముందుగా వాటికి ఆ సమాన స్థాయి కల్పించాలి.లైసెన్సులు త్వరితంగా రావాలన్నా, పన్నుల వడ్డింపు లేకుండా ఎరువుల రవాణా జరగాలన్నా, కనీస మద్దతు ధరతో వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ కేంద్రాలను ఏర్పాటుచేయాలన్నా, ఎఫ్ పి ఓలు విత్తన ఉత్పత్తి చేపట్టాలన్నా, యితర వివిధ పథకాల ప్రయోజనాలు పొందాలన్నా ఎఫ్ పి ఓలకు లేదా ఎఫ్ పి సి లకు సహకార సంఘాలు లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలతో సమాన స్థాయి అత్యవసరం. అందువల్ల ముందుగా ఆ స్థాయి కల్పించేలా రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం నిర్దిష్టమైన ఉత్తర్వులు జారీచేయాలి. ఎఫ్ పి ఓలు లేదా ఎఫ్ పి సి ల వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై ఆదాయం పన్ను, మ్యాట్  వంటివి విధించకూడదు. ఎఫ్ పి ఓలు లేదా ఎఫ్ పి సి ల ప్రోత్సాహక సంస్థలైన సి బి బి ఓలకు ఈ ప్రాజెక్ట్ అమలు సంస్థలు (ఐ ఏలు) ఒప్పందం ప్రకారం నిర్వహణ ఖర్చులను చెల్లించవలసి వుంటుంది. కాని సి బి బి ఓల నిర్వహణలోని ప్రతి ఎఫ్ పి ఓ లేదా ఎఫ్ పి సి నిర్దేశిత లక్ష్యాలను నూటికి నూరుశాతం పూర్తిచేస్తే తప్ప చెల్లింపులు చేయడంలేదు. అయితే, అన్ని ఎఫ్ పి ఓలు లేదా ఎఫ్ పి సిలు అంటూ మొండిచెయ్యి చూపిస్తే, సి బి బి ఓలకు , ఎఫ్ పి ఓలకు రాబడి నిలిచిపోయి, అభివృద్ధి కుంటుపడుతుంది. అన్నిటిని ఒకే గాట కట్టిచూడకుండా దేని పనితీరుకు అనుగుణంగా వాటికి నిర్వహణ ఖర్చులు మంజూరుచేయడం ఈ సమస్యకు పరిష్కారం.ఇక ఎస్ ఎఫ్ ఏ సి నుంచి కూడా సి బి బి ఓలకు, ఎఫ్ పి ఓలకు నిధుల విడుదల ఎంతో జాప్యమవుతున్నది. ప్రాజెక్టు అమలు సంస్థలు కూడా ఎఫ్ పి ఓలకు నిర్వహణ ఖర్చులు, ఈక్విటి గ్రాంటు విడుదలను ప్రాధాన్య అంశంగా పరిగణించాలి. నిధుల విడుదలలో జాప్యాలు ఎఫ్ పి ఓల లేదా ఎఫ్ పి సిల పనితీరును దెబ్బతీస్తాయి. పైగా ప్రాజెక్టు అమలు సంస్థలు ప్రతిసారి ఆడిటర్ ఆమోదించిన వినియోగ ధ్రువపత్రం అందజేయాలని ఒత్తిడి చేస్తున్నాయి.  పనితీరు ఆధారంగా నిధుల విడుదల జరగాల్సివుంటే, ఇక ఆడిటర్ ధ్రువపత్రంతో పనేమిటి? ఇంతేకాకుండా, ప్రాజెక్టు అమలు సంస్థలు విడుదలచేసే నిధులపై ఆదాయంపన్ను, జి ఎస్ టి వసూలుచేస్తున్నాయి. అది గ్రాంట్ ఫండ్ కదా దానిపై పన్ను మినహాయింపు ప్రసక్తి ఎక్కడనుంచి వస్తుంది? నిర్దేశిత లక్ష్యాలను నెరవేర్చలేకపోవడం అంటూ కూడా విడుదలచేయవలసిన నిధులలో తగ్గిస్తున్నారు. అయితే, ఎందుకు తగ్గించారో కూడా సి బి బి ఓలకు, ఎఫ్ పి ఓలకు బొత్తిగా సమాచారం ఉండడం లేదు. స్వార్థప్రయోజనాలతో కొందరు వ్యాపారులు రైతుల మసుగులో ఎఫ్ పి ఓలను ఏర్పాటు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం ముందుగా వీటన్నిటిని పరిష్కరించకపోతే అశించిన విధంగా ఎఫ్ పి ఓల ప్రగతి సాధన అత్యాశే అవుతుంది.


Edited, Printed, Published and owned by **T.Chandra Sekhar Reddy;** Printed at Kala Jyothi Process Pvt.Limited, S No:185, Kondapur, Hyderabad-500133, Ranga Reddi District, Telangana;Published at Mahila Abhivruddhi Society, Andhra Pradesh (APMAS), Plot No.11&12,HUDAColony, Tanesha Nagar, Near DreamVally,Manikonda,Rangareddi District,Hyderabad-500089. **Editor:**T.**Chandra Sekhar Reddy**


శత్రువును దారుణంగా దెబ్బతీయాలంటే  మిత్రునిగా మార్చుకోవడమే

# మహిళా సాధికారత

ఎడిటర్ : **టి.చంద్రశేఖర రెడ్డి**  అసోసియేట్ ఎడిటర్ : **జె.వి. క్రిష్ణమూర్తి**

ఎడిటోరియల్ కమిటి : ఏ. కళామణి, ఎస్. రామలక్ష్మి, ఎన్.వినాయకరెడ్డి, బి.వెంకటేశ్వర్లు

కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి  కన్సల్టెంట్ : కె.రఘురామరాజు


## లోపలి పేజీలలో ....


- అన్నమయ్యజిల్లాలో చిరుధాన్యాల మహోత్సవం ...05
- చిత్తూరు జిల్లాలో సుస్థిరత దిశగా ఎఫ్ పి ఓలు! ...06
- జాతీయ పురస్కారాలలో తెలంగాణ ...08
- మహిళా పారిశ్రామికవేత్తలకు నాబార్డ్ సన్మానం ...10
- పర్యావరణానుకూల వ్యవసాయంపై శిక్షణ ...12
- సహకార విలువలను ప్రతిబింబించిన సదస్సు ! ...14
- తెలంగాణాలో కొత్తగా వంద పీఏసీఎస్‌లు ...15
- ఎరువులు, విత్తనాల వ్యాపారులపై నిఘా! ...17
- ఈ మందులతో పురుగులు చావడం లేదు ! ...18
- 'మంగు'తో కునారిల్లుతున్న మధురఫలం ! ...20
- మామిడితోటలో కోళ్ళ పెంపకంతో సంపాదన! ...21
- తెలంగాణాలో 117 శాతం పెరిగిన సాగు ...22
- పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని ఎంత తపన ! ...23
- నెలకు రూ.10 వేలు అందించే అటల్ పెన్షన్ ! ...25
- ఆయిల్ పామ్ కాదు... చెరకు సాగు ముఖ్యం ...26
- ఇలా మందులు వేసుకుంటే అనారోగ్యాలు ! ...28
- తబలా.. మాంత్రికురాలు అనురాధా పాల్ ! ...29
- ఎన్నో వ్యాధులను ముందే సూచించే దంతాలు ! ...30
- కాఫీ ప్రియులకు కానుకగా 'తినే' కప్పులు ! ...32
- స్త్రీనిధి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు ...34


### 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్)

'**మ**హిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశం లోని ఇతర అనేక రాష్ట్రాలలో స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడం కోసం మహిళా సాధికారత పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.


| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్ళకు | : | రూ. 200 |
| మూడేళ్ళకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | |
|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : రూ. 10,000 |


**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**

మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్‌వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089. ఫోన్ : 08413-403118
Web: www.apmas.org, E Mail: info@apmas.org


అబద్ధమాడడం సులువుగానే అనిపించవచ్చు , కాని అబద్ధాలతో నెగ్గుకురావడం చాలా కష్టం సుమా !

# అన్నమయ్య జిల్లాలో చిరుధాన్యాల మహోత్సవం

– ఎన్ వినాయక రెడ్డి



ఐక్యరాజ్య సమితి 2023వ సంవత్సరాన్ని 'అంతర్జాతీయ చిరుధాన్యాల (మిల్లెట్స్') సంవత్సరం'గా ప్రకటించిన దానికి అనుగుణంగా సెర్ప్ సీఈఓ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి జిల్లాలో చిరుధాన్యాల మహోత్సవం జరుపవలసిందిగా జిల్లా కలెక్టర్లను, ఇతర శాఖల ఉన్నతాధికారులను కోరారు. ఆ మేరకు అన్నమయ్యజిల్లా కలెక్టర్, డిఆర్‌డిఏ, వ్యవసాయశాఖ, కెవికె, ఏపీ సిఎన్ఎఫ్, ఐసిడిఎస్, జిల్లా పరిశ్రమల శాఖ, ఏపిమాస్ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏప్రిల్ 10న జిల్లాలో మిల్లెట్ మహోత్సవాన్ని జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టర్ కార్యాలయంలో జరపాలని నిర్ణయించి, కార్యాచరణ ప్రణాళికను, ఈ క్రింది విధంగా బాధ్యతలను నిర్దేశించారు.

| సం. | శాఖ / అధికారి | నిర్వహించవలసిన కార్యక్రమాలు |
|---|---|---|
| 1 | పి.డి. డి.ఆర్.డి.ఎ | కార్యక్రమ నిర్వహణ, సంబంధిత శాఖలతో సమన్వయం |
| 2 | జిల్లా వ్యవసాయ అధికారి | చిరుధాన్యాల సమగ్ర సమాచార సేకరణ, ప్రదర్శన, చిరుధాన్యాల సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం |
| 3 | డి.పి.యం. ఎ.పి.సి.యన్.ఎఫ్ | చిరుధాన్యాలతో మిల్లెట్ చక్రం రూపొందించడం, లోగో అలంకరణ, చిరుధాన్యాలతో ముగ్గులు, స్టాల్ ఏర్పాటు చేయడం |
| 4 | ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐ.సి.డి.యస్ | క్షేత్ర స్థాయి నుండి చిరుధాన్యాల వంటకాల ప్రదర్శన. |
| 5 | ప్రోగ్రాం కోఆర్డినేటర్, కె.వి.కె,కలికిరి | చిరుధాన్యాల (విత్తనాల) రకాల సేకరణ ప్రదర్శన, స్టాల్ ఏర్పాటు. |
| 6 | జిల్లా పరిశ్రమల అధికారి | చిరుధాన్యాల ప్రాసెసింగ్ యంత్రాల ప్రదర్శన. ప్యాకింగ్, బ్రాండింగ్ మార్కెటింగ్‌పై అవగాహన కల్పించడం |
| 7 | సి.ఈ.ఓ, ఏపిమాస్ | చిరుధాన్యాలతో 'రెడీ టు కుక్' స్టాల్ ఏర్పాటు, విలువపెంపుపై అవగాహన |

అనుకున్న విధంగా, ఏప్రిల్ 10న జిల్లా కేంద్రం రాయచోటి కల్లెక్టర్ కార్యాలయంలో మిల్లెట్ మహోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కలెక్టర్ గారు, జిల్లా ఇతర ఉన్నతాధికారులు, రైతులు ముందుగా అక్కడ మిల్లెట్స్‌తో ఏర్పాటు చేసిన 12 స్టాళ్ళను సందర్శించారు. ఏపిమాస్ ఏర్పాటు చేసిన 1వ స్టాల్‌ను సందర్శించి, ఏపిమాస్ కార్యక్రమాల గురించి, చిరుధాన్యాల పంటలకు అందించే ప్రోత్సాహాన్ని గురించి తెలుసుకున్నారు. ఏపిమాస్ నిర్వహణలోని ఎఫ్ పి ఓల రైతు మహిళలు చిరుధాన్యాలతో తయారుచేసిన వంటలను రుచి చూశారు.

అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అన్నమయ్య జిల్లా కల్లెక్టర్ గారు, ఇతర అధికారులు చిరుధాన్యాల ప్రాముఖ్యత, మండలాల్లో చిరుధాన్యాల షాప్స్ ఏర్పాటు, చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహకాలు, చిరుధాన్యాల వంటలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. ప్రతి మండలములోను మిల్లెట్ మహోత్సవాన్ని జరుపవలసిందిగా జిల్లా కలెక్టర్ అధికారులను కోరారు.

ఏపిమాస్ అందించిన సహకారానికి పిడి–డిఆర్‌డిఎ, కలెక్టర్‌గారు అభినందనలు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం మధ్యాహ్నం 1.30కి విజయవంతంగా ముగిసింది. ■

ఎంత కాలం జీవించామని కాదు, ఎలా జీవించామనేది ముఖ్యం

# చిత్తూరు జిల్లాలో సుస్థిరత దిశగా ఎఫ్ పి ఓలు!

– ప్రహల్లాద, వినాయకరెడ్డి

**చి**న్న, మధ్యతరగతి ముఖ్యంగా మహిళా & యువరైతులతో రైతు ఉత్పత్తిదారు సంఘాలను ఏర్పాటు చేసి వాటిని స్వయం పాలనా దిశగా బలోపేతం చేసి సభ్య రైతులకు కావలసిన అన్ని రకాల సేవలు ఈ రైతు సంఘాల ద్వారా తక్కువ ధరలకు సభ్య రైతులకు అందించుతూ సుస్థిరత దిశగా ముందుకు సాగించాలన్న సదుద్దేశ్యంతో జి.ఐ.జెడ్ జర్మని వారి ఆర్థిక సహాయముతో హరిత వినూత్న కేంద్ర పథకములో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని రామసముద్రం, మదనపల్లి, నిమ్మనపల్లి, వేంకటగిరి కోట, పలమనేరుకురబలకోట, వాల్మీకిపురం మరియు కలికిరి మొదలగు ఎనిమిది మండలములలో శ్రీ సి.ఎస్. రెడ్డి గారి మార్గదర్శకత్వంలో ఏపిమాస్ సంస్థరైతు ఉత్పత్తిదారు సంస్థలను ఏర్పాటు చేసింది.

రైతు ఉత్పత్తిదారు సంస్థలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా సభ్యరైతులకు కావలసిన వివిధ రకాల మార్కెటింగ్ సేవలను అందించడంతో పాటు సభ్య రైతులకు కావాలసిన విలువ ఆధారిత సేవలను కూడా అందించడం జరిగింది.

ఈ సంస్థలు ప్రతి సంవత్సరం ఆడిట్ చేయించడం మొదలగు కొన్ని చట్టబద్ధమైన కార్యక్రమాలను పూర్తి చేసి లాభ నష్టాలను బేరీజు వేసుకొని తదుపరి కార్యక్రమాలకు రూపకల్పన చేసుకొని ముందుకు సాగుతున్నారు. సెప్టంబరు, 2015వ సంవత్సరంలో ప్రయోగాత్మకంగా రెండు మండలములతో ప్రారంభమైన హరిత వినూత్న కార్యక్రమం ఎనిమిది మండలములకు విస్తరించించి అనేక కార్యక్రమాలను అమలు చేసి డిసెంబరు, 2022 నాటికి సమాప్తమయింది. విజయవంతంగా అమలు జరుగుచున్న ఈ కార్యక్రమ దశ మరియు దిశలను తెలుసుకొనుటకు జి.ఐ.జెజ్ వారు ఉత్పాన్ లాబ్స్, బెంగలూరు వారిచే 2021 సెప్టెంబరు నెలలో మదింపు చేయించడం జరిగింది. ఆ లాబ్స్ వారు తమ నివేదికలో రైతు ఉత్పత్తిదారు సంస్థల మనుగడపై సంతృప్తిని వ్యక్తపరిచి భవిష్యత్‌లో సంస్థల సుస్థిరతకు కొన్ని సలహాలు చేయడం జరిగింది. హరిత వినూత్న కేంద్ర పథకము డిసెంబరు 2023తో ముగిసి నందున ప్రస్తుతము రైతు ఉత్పత్తిదారు సంస్థలు ఏవిధంగా ఉన్నవో తెలుసుకొనుటకు ఏపిమాస్ సిబ్బందిచే మార్చి– ఏప్రిల్ 2023 నెలలలో మరోసారి మదింపు చయడం జరిగింది. ఆ మదింపు వివరాలు క్లుప్తంగా క్రింద తెలియజేయడం జరిగినది.

**రైతు ఉత్పత్తిదారు సంస్థలు సభ్యులకు అందించుచున్న సేవలు:**

ఏపిమాస్ సంస్థ వారి సహకారముతో రైతు ఉత్పత్తిదారు సంస్థలు వివిద సంస్థలతో ఒప్పందాలు చేసుకొని వారి సభ్యులకు ప్రధానంగా మూడు రకాల సేవలు అందించు చున్నవి

**1. ఉత్పాదక మార్కెటింగ్ సేవలు**

- ప్రతి ఎఫ్.పి.ఓ కూడా రైతు సమృద్ధి సేంద్రాలను ఏర్పాటు చేసుకొని రైతులకు కావలసిన అన్ని రకాల ఉత్పాదక సేవలు అనగా ప్రముఖ కంపెనీల నుండి ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు సరసమైన ధరలకు అమ్మడం జరుగుచున్నది.
- పశుపోషణకు సంబందించి ప్రముఖ కంపెనీల దాణా, టానిక్‌లు మొదలగునవి అమ్మడం జరుగుచున్నది. నిమ్మనపల్లి మొదలగు మండలాలలో సభ్య రైతులకు కావలసిన పశువుల దాణాను వారి గ్రామాలలోనే అమ్మడం వలన ఎక్కువ మందికి సేవలు అందించడంతో పాటు సభ్యులకు చాల సహయం అందించడం జరుగుతున్నది.
- చిత్తూరు జిల్లాలోని రైతులు వివిధ రకాల కూరగాయల పంటలకు ముల్చింగ్‌ను వాడుతారు. అందువలన రైతు ఉత్పత్తిదారు సంస్థలు ప్రముఖ కంపెనీల మల్చింగ్‌ను

సరసమైన ధరలకు అందించడం జరుగుతున్నది.

- రైతులకు కావలసిన యంత్రాలు, యంత్ర పరికరాలు, టార్పాలిన్, స్ప్రేయర్లు, డ్రిప్ పరికరాలు మొదలగు నవి అమ్మడం జరుగు తున్నది.

**2. కూరగాయల మార్కెటింగ్ సేవలు:**

- ఎఫ్.పి.ఓ లు రైతుల తోటల వద్ద నుండే వివిధ రకాల పండ్లు, కూరగాయాలను కొనుగోలు చేసి రైతులకు సేవలు అందించడం జరుగుతున్నది. కోవిడ్ తీవ్రత ఎక్కువగా వున్న సమయంలో రైతుల తోటల వద్ద నుండి 2600 మెట్రిక్ టన్నుల టమాటలను కొనుగోలు చేసి ఏపిమాస్ వారి సహాయముతో వివిధ సంసాదన పరిశ్రమలకు అమ్మడం జరిగింది.

**3. అనుసంధాన కార్యక్రమాలు:**

ప్రభుత్వంలోని రైతుల అభివృద్ధి కొరకు పాటుపడే విభాగాలు, వివిధ ప్రైవేట్ సంస్థలతో ఎఫ్.పి.ఓ లు సత్సంబందాలు ఏర్పాటు చేసుకొని సభ్య రైతులకు అనేక సేవలు అందించుచున్నారు.

- రామసముద్రం, నిమ్మనపల్లి, మదనపల్లి, పలమనేరు మరియు వి.కోట మొదలగు ఎఫ్.పి.ఓ లు ఉద్యాన శాఖ వారినుండి 75 శాతం సబ్సిడీతో 6.5 టన్నుల కూరగాయల రవాణా ఐషర్ వాహనము కొనుగోలు చేయడంతో పాటు ప్రతి ఎఫ్.పి.ఓ కు రూ.3.0 లక్షల ఈక్విటి గ్రాంట్ మంజూరు చేయడం జరిగింది. ఈ మొత్తంను వ్యాపారమునకు పెట్టుబడిగా వాడుచున్నారు.
- కురబలకోట, వాల్మికిపురం, కలికిరి మరియు పీలేరు ఎఫ్.పి.ఓ లకు రూ.5.0 లక్షల చొప్పున ఉద్యాన శాఖ వారు పెట్టుబడి నిధుల కొరకు ఈక్విటీ గ్రాంట్‌లను మంజూరు చేసినారు.
- నిమ్మనపల్లికి వ్యవసాయశాఖ వారు రైతు సేవా కేంద్రము కొరకు యంత్రాలు మంజూరు చేయగా పశువైద్య శాఖ వారు గడ్డిని మోపు చేయు యంత్రము మంజూరు చేసినారు.
- ఈ ఎనిమిది ఎఫ్.పి.ఓ లకు కేంద్ర ప్రభుత్వ "ఒక జిల్లా ఒక ఉత్పత్తి" పథకము ద్వారా ప్రతి ఎఫ్.పి.ఓ కు రూ.3.0 కోట్ల విలువ చేసే ప్రాథమిక సంసాదన కేంద్రములను మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా ఉద్యానశాఖ వారు ప్రతి ఎఫ్.పి.ఓ కు రూ.15.0 లక్షల విలువ చేసే కూరగాయల సేకరణ కేంద్రాలను మంజూరు చేయడం జరిగింది

(మిగతా 16 వ పేజీలో)

| నం. | ఎఫ్.పి.ఓ పేరు | మొత్తం | పురుషులు | స్త్రీలు |
|---|---|---|---|---|
| 1. | మర్యాద రామన్న పట్నం రైతు ఉత్పత్తిదారుల కంపెని, మదనపల్లి | 1377 | 731 | 646 |
| 2. | నిమ్మనపల్లిరైతు ఉత్పత్తిదారుల కంపెని | 1393 | 770 | 623 |
| 3. | కౌండిన్యరైతు ఉత్పత్తిదారుల కంపెని, పలమనేరు | 764 | 524 | 240 |
| 4. | రామసముద్రం మండల వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థల సమాఖ్య | 2163 | 1426 | 737 |
| 5. | వి.కోట మండల వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థల సమాఖ్య | 978 | 760 | 218 |
| 6. | కలికిరి రైతు ఉత్పత్తి దారుల సంస్థ | 551 | 402 | 149 |
| 7. | కురబలకోట రైతు ఉత్పత్తిదారుల సంస్థ | 662 | 0 | 662 |
| 8. | వాల్మీకిపురం రైతు ఉత్పత్తిదారుల సంస్థ | 647 | 423 | 224 |
| | మొత్తం | 8535 | 5036 | 3499 |

# జాతీయ పురస్కారాలలో తెలంగాణ జయకేతనం !




ఉత్తమ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులను తెలంగాణ ప్రతినిధులు సోమవారం ఢిల్లీలో అందుకున్నారు. జల సమృద్ధి, ఆరోగ్యం సామాజిక రక్షణ మహిళా మిత్ర, పేదరిక రహిత, జీవనోపాధుల పెంపు, సుపరిపాలన, పచ్చదనం-పరిశుభ్రత, స్వయం సమృద్ధ మౌలిక వసతులు కల్పన విభాగాల్లో దేశంలోనే ఉత్తమ పనితీరు కనబరిచి తెలంగాణ రాష్ట్రం 13 జాతీయ పురస్కారాలు దక్కించుకున్న విషయం విదితమే. అందులో గ్రామ పంచాయతీలు 11, మండల, జిల్లా పరిషత్తులు ఒక్కటి చొప్పున అవార్డులను కైవసం చేసుకున్నాయి.

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించు కొని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఢిల్లీ విజ్ఞాన్‌భవన్లో పంచాయతీలకు ప్రోత్సాహంపై జాతీయ సదస్సు అవార్డుల ప్రధానోత్సవం' కార్యక్రమాన్ని నిర్వహించింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పాటు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయమంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్‌లు అవార్డులను ప్రదానం చేశారు. రాష్ట్రానికి దక్కిన అవార్డులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీపీ, జడ్పీ చైర్మన్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు స్వీకరించారు.

అనంతరం తెలంగాణలో పల్లె ప్రగతి పేరిట చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు వివరించారు. నానాజీ దేశముఖ్ సర్వోత్తమ పంచాయత్ రాష్ట్ర వికాస్ పురస్కార్ (ఎన్‌డీఎస్‌పీఆర్‌బీపీ) విభాగంలో ఉత్తమ జడ్పీ ద్వితీయ కింద ములుగుకు రూ. 3 కోట్లు ఉత్తమ మండల పరిషత్తు ద్వితీయ కింద తిమ్మాపూర్/

ఎల్ఎండీ/కరీంనగర్ జిల్లా)కు రూ.1.75 కోట్లు, గ్రామ్ ఉద్గా స్వరాజ్ విశేష్ పంచాయత్ పురస్కారం (జీయూఎస్పీపీ) విభాగంలో తృతీయ పురస్కారం దక్కించుకున్న ముద్రా(కే) (ఆదిలాబాద్) పంచాయతీకి రూ.50 లక్షలు, కార్బన్ న్యూట్రల్ విశేష్ పంచాయత్ పురస్కారం (సివిస్పీసీస్) కేటగిరీలో రెండో పురస్కారం దక్కిన కన్హ (రంగారెడ్డి జిల్లా) పంచాయతీకి రూ.75 లక్షలు, దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ జాతీయ పురస్కారం (డీడీయూపీఎస్పీపీ) విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన గౌతంపూర్ (భద్రాద్రి కొత్తగూడెం), నెల్లుట్ల (జనగామ), కొంగట్పల్లి (మహబూబ్నగర్), ఏపూర్ (సూర్యాపేట) పంచాయతీలకు రూ.1 కోటి చొప్పున, ద్వితీయ స్థానంలో నిలిచిన మన్దొడ్డి (జోగులాంబ-గద్వాల), చీమలదరి (వికారాబాద్)లకు రూ.75 లక్షల చొప్పున, తృతీయ స్థానం దక్కించుకున్న సుల్తాన్పూర్ (పెద్దపల్లి), గంభీరావుపేట (రాజన్న- సిరిసిల్లు) పంచాయతీలకు రూ.50 లక్షల చొప్పున నగదు అందజేశారు. ప్రత్యేక కేటగిరీ అవార్డు దర్శించుకున్న ఎర్రవల్లి (సిద్ధిపేట) పంచాయతీకి ధ్రువ పత్రం మాత్రమే అందజేశారు.

### గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పల్లె ప్రగతి సహా గ్రామీణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు ఇందుకు దోహదపడ్డాయన్నారు. తాజాగా సాధించిన జాతీయ పురస్కారాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పంచాయతీల అభివృద్ధిలో రాష్ట్రం ప్రతి అంశంలోనూ అగ్రగామిగా నిలిచి, అత్యధిక అవార్డులు గెలుచుకుందన్నారు. ఇదే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా పల్లెల అభివృద్ధి కోసం తమ కృషి కొనసాగుతుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. పచ్చదనం, పరిశుభ్రతతో పాటు పలు అభివృద్ధి ఇతివృత్తాల్లో తెలంగాణ పంచాయతీలు దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలిచిన నేపథ్యంలో, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలో సోమవారం జాతీయ అవార్డులు అందుకోవడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం




చేశారు. కేంద్రం ప్రకటించిన మొత్తం 48 ఉత్తమ అవార్డుల్లో 13 రాష్ట్రమే కైవసం చేసుకోవడం మనందరికీ గర్వకారణ మన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, కార్యదర్శి సందీప్కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ అభినందించారు.

### నిధులు తగ్గిస్తున్న కేంద్రం: ఎర్రబెల్లి

పనితీరును గుర్తించి తెలంగాణ పంచాయతీలకు అవార్డులిస్తున్న కేంద్రం నిధులను మాత్రం తగ్గిస్తోందని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు వాపోయారు. ఢిల్లీలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... "సీఎం కేసీఆర్ గ్రామాలను అభివృద్ధిబాట పట్టించారు. తెలంగాణ పల్లె ముఖ చిత్రం మార్చిన మిషన్ భగీరథ పథకానికి రూ. 19 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫార్సు చేసినా కేంద్రం రూపాయి ఇవ్వలేదు. ఉపాధి. హామీకి సంబంధించి రాష్ట్రానికి ఇవ్వాల్సిన రూ. 907 కోట్ల మెటీరియల్ కంపొనెంట్ నిధులను విడుదల చేయాలి' అని కోరారు. ■

# మహిళా పారిశ్రామిక, వ్యాపార వేత్తలకు నాబార్డ్ సన్మానం




*నాబార్డ్ తెలంగాణా ప్రాంతీయ కార్యాలయం ఛీఫ్ జనరల్ మేనేజర్ శ్రీమతి సుశీల చింతల ప్రసంగం*

**అం**తర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, నాబార్డ్ తెలంగాణా ప్రాంతీయ కార్యాలయంలో మార్చి 8వ తేదీన నాబార్డ్ ప్రోత్సాహంతో తెలంగాణాలో అమలుజరిగే వివిధ పథకాలకు చెందిన మహిళా పారిశ్రామిక వేత్తలను, వ్యాపారవేత్తలను ఘనంగా సన్మానించారు. సన్మానం పొందినవారు ఎస్ హెచ్ జి లు, ఎఫ్ పి ఓలు, ఓ ఎఫ్ పి ఓలకు చెందిన మహిళలు. మహిళా సాధికారత సాధన కోసం వీరు చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా వారిని సన్మానించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి (పి జె టి ఎస్ ఏ యు) చెందిన అగ్రిహబ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా శాస్త్రి ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ మహిళా పారిశ్రామిక వేత్తలను, వ్యాపారవేత్తలను సన్మానించిన నాబార్డ్ తెలంగాణా ప్రాంతీయ కార్యాలయం ఛీఫ్ జనరల్ మేనేజర్ శ్రీమతి సుశీల చింతల తమ తమ రంగాలలో వీరు మహిళల జీవితాలలో గుణాత్మక మార్పుకోసం చేసిన విశిష్ట కృషిని కొనియాడారు.




*అవార్డుల బహూకరణ*

మన సమాజంలో మహిళలు పోషిస్తున్న కీలక పాత్రను గురించి శ్రీమతి సుశీల చింతల తమ ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ప్రతి మహిళ తన తోటి మహిళలను ప్రోత్సహిస్తూ, కలసికట్టుగా సాధికారత సాధించాలనిఅభిప్రాయపడ్డారు.

వాతావరణ పరంగా వచ్చిన మార్పులనుగురించి ఆమె ప్రస్తావిస్తూ, ఈ మార్పుల దుష్ఫలితాలను ఉపశమింప జేయడానికి మహిళలు అనుసరించవలసిన మార్గాలను సూచిస్తూ,




*అవార్డులు పొందిన మహిళలతో గ్రూప్ ఫోటో*

ఈ దిశగా యిప్పుడు తగిన చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో ఎక్కువగా నష్టపోయేది మహిళలేనని హెచ్చరికగా చెప్పారు.

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి (పి జె టి ఎస్ ఏ యు) చెందిన అగ్రిహబ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా శాస్త్రి కుటుంబంలో మహిళల ప్రాధాన్యాన్ని వివరించారు. తమ కుటుంబాలలో రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తుకు పునాదివేయడంలో ఎన్నో విధాలుగా పాటుపడుతుండడం ఎస్ హెచ్ జి విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఈ సందర్భంగా మహిళా సాధికారత ఆవశ్యకతను వివరిస్తూ, మ్యాజిక్ షో, జానపద గీతాల గానంతో కూడిన 'కళాజాత'ను ప్రదర్శించారు. నాబార్డ్ తన కార్యాలయ ప్రాంగణంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, వ్యాపార ప్రక్రియకు కూడా ఈ వేడుకలో చోటు కల్పించారు.

ఈ స్టాల్స్‌ను శ్రీమతి కల్పనా శాస్త్రి ప్రారంభించారు. చేనేత చాపలు, బెడ్ షీట్లు, మహిళలకు సిల్క్, నూలు దుస్తులు,



*రూరల్ మార్ట్ ఆన్ వీల్స్ ప్రారంభోత్సవం*

మహిళలకు ఎంతైనా గర్వకారణమైన విషయమని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం జి-20 దేశాల అధ్యక్ష స్థానాన్ని అలంకరిస్తున్న మనదేశం, ఈ పదవీకాలంలో చేపట్టే కార్యక్రమాలలో మహిళాభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం యివ్వాలని సూచించారు.

తన జి-20 దేశాల అధ్యక్ష పదవీ హయాంలో చేపట్టే కార్యాచరణ ప్రణాళికలో 'మహిళా సాధికారత' ఒక అంశంగా వుంటుందని మన దేశం యిప్పటికే స్పష్టం చేసిన చిరుధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయానికి వీలుగా ఈ స్టాల్స్‌ను వృత్తి కళాకారులు, ఎస్ హెచ్ జి లు, ఓఎఫ్ పి ఓ లకు కేటాయించారు.

అందరూ మహిళలతో కూడిన ఆజీవ ఎఫ్ పి సి ఎల్ కు నాబార్డ్ తోడ్పాటుతో సమకూర్చిన 'రూరల్ మార్ట్ ఆన్ వీల్స్' ను శ్రీమతి సుశీల చింతల, ఏపిమాస్ ఎండి, సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి జెండాలు ఊపి లాంఛనంగాప్రారంభించారు. ■

# పర్యావరణానుకూల వ్యవసాయంపై శిక్షణ

– ఎస్ అబ్దుల్ ఖాదర్

వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించడం వలన భూమి, నీరు, వాతావరణం ఏవిధంగా కలుషితమవుతున్నదో, మనుషుల, పశువుల ఆరోగ్యానికి ఎంత నష్టం కలుగుతున్నదో ఏపిమాస్ శిక్షణ కార్యక్రమాల ద్వారా రైతులు అవగాహన పొందారు. వీరిలోపలువురు గత మూడు సంవత్సరాలుగా సేంద్రియ



వ్యవసాయ విధానాలను అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టింబక్టు ఫౌండేషన్‌కు చెందిన కైలాసం వ్యవసాయ క్షేత్రంలో కురబలకోట, వాల్మీకిపురం, మదనపల్లి, నిమ్మనపల్లి మండలాలకు చెందిన 23 మంది రైతులు, ముగ్గురు సిబ్బంది, మొత్తం 26మంది 'బయో డైనమిక్ వ్యవసాయం' (పర్యావరణ అనుకూల వ్యవసాయం)పై రెండు రోజులు శిక్షణ పొందారు.

టింబక్టు ఫౌండేషన్‌కు చెందిన శ్రీ నీలకంఠ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కైలాసం వ్యవసాయ క్షేత్రం విస్తీర్ణం 109 ఎకరాలు. 60 సంవత్సరాల క్రిందట ఈ ప్రదేశం బీడు భూములతో కూడిన పచ్చదనం లేని రహిత ఖాళీ ప్రదేశం. ఈ క్షేత్రాన్ని 2010లో ఏర్పాటు చేసినప్పుడు ఎలాంటి మొక్కలు, చెట్లు, గడ్డి లేకుండా ఉండేవి. ఇప్పుడు 35 ఎకరాలలో పంటలు ఉన్నాయి. కూరగాయ పంటలు ఒక ఎకరాలో, గడ్డి, పండ్ల తోటలు 10 ఎకరాలలో సాగుచేస్తున్నారు.

శ్రీ నీలకంఠ టింబక్టు ఫౌండేషన్ కార్యక్రమాలను వివరిస్తూ, 9 మండలాలలో 30,000 రైతు కుటుంబాలతో కలసి పని చేస్తున్నారని, అందులో 2500 మంది రైతులు సేంద్రియ వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. టింబక్టు వారి ధరణి సంస్థ ద్వారా 15 రకాల వ్యవసాయ ఉత్పత్తులు ఉత్పత్తి అవుతున్నాయి.

1960ల్లో హరిత విప్లవం మొదలైనది. దిగుబడి, ఆదాయం పెరిగినప్పటికి, గత 30–40 సంవత్సరాల కాలంలో రసాయనిక వ్యవసాయంతో భూమి సారహీనమైంది. అందువల్ల కనీసం 3 నుండి 4 సంవత్సరాలు సేంద్రియ వ్యవసాయం చేస్తేనే భూమి బాగుపడుతుంది. సేంద్రియ ఉత్పత్తులకు మరింత నాణ్యత, మంచి రంగు, రుచి, వాసన రావాలంటే "బయోడైనమిక్ వ్యవసాయం" చేయాలి.

ఆస్ట్రియా దేశానికి చెందిన తత్వవేత్త, సంఘ సంస్కర్త రుడాల్ఫ్ స్టైనర్ 1924లో వ్యవసాయం గురించి చేసిన ఉపన్యాసాలు "బయోడైనమిక్ వ్యవసాయం" పుట్టడానికి దోహదపడ్డాయి. సేంద్రియ వ్యవసాయంలో ప్రధానంగా భూమిపై దృష్టి ఉంచి పని చేస్తాము. బయో డైనమిక్ వ్యవసాయంలో భూమితో పాటు చుట్టూ వాతావరణాన్ని, ఆకాశాన్ని (విశ్వాంతరాళం, గ్రహాలు) గమనిస్తూ పని చేస్తాము.

బయో డైనమిక్ ఎరువులు బి.డి 500, బి.డి 501 నుండి బి.డి 507 వరకు, బి.డి.సి.(బయో డైనమిక్ కంపోస్టు), సి.పి.పి తయారు చేయు విధానాన్ని శ్రీ నీలకంఠ వివరించారు. రైతులు , కైలాసం వ్యవసాయ క్షేత్రం సిబ్బంది కలిసి సి.పి.పిని తయారు చేశారు.

**సి.పి.పి. తయారుచేయుటకు కావలసిన పదార్థాలు**

1. ఆవు ఆరోజు పెట్టిన పేడ – 60 కేజీలు
2. కోడి గుడ్ల పౌడర్ – 200 గ్రాములు
3. బోరు పిండి – 200 గ్రాములు
4. బి.డి 502 నుండి బి.డి 506 వరకు – 2 గ్రాముల చొప్పున



5. బి.డి. 506 ద్రావణం – 10 మి.లీ.

**సి.పి.పి. తయారుచేయు పద్ధతి**

- ముందుగా భూమిలో 3 అడుగుల పొడవు, 2 అడుగుల వెడల్పు, 1.5 అడుగుల లోతు గుంత తీసి దాని చుట్టూ మట్టి, ఇటుకలను పేర్చి గోడ మాదిరిగా తయారు చేసుకోవాలి
- గుంత అడుగు భాగాన మట్టి తప్ప ఏమీ లేకుండా శుభ్రం చేయాలి.
- ఆవులు ఆ రోజు పెట్టిన 60 కేజీల పేడను సేకరించి, దానిలో మలిన పదార్థాలను వేరు చేసి, 200 గ్రాముల బోరు పిండి, 200 గ్రాముల కోడి గుడ్ల పొడిని పేడలో కలిపి చేతులతో పిసికి, కాళ్ళతో త్రొక్కి మెత్తగా చేయాలి.
- బాగా కలిపిన ఈ మిశ్రమాన్ని గుంతలో వేసి, చదును చేసి, దానిపై ఏడు రంధ్రాలు చేసి, ఒక్కొక్క రంధ్రంలో బి.డి 502 నుండి బి.డి 506 వరకు రెండు గ్రాముల చొప్పున వేసి, రంధ్రాలను పేడ మిశ్రమంతో మూయాలి.
- మిగిలిన రెండు రంధ్రాలలో 10 మి.లీ. బి.డి. 507 ద్రావణంకు 250 మి.లీ. స్వచ్ఛమైన త్రాగునీటిని కలిపి 10 నిమిషాల పాటు బాగా సుడులు తిరుగునట్లు కలిపి సగం ద్రావణాన్ని పోసి, మిగిలిన సగం ద్రావణాన్ని పేడ మీద చిలకరించాలి
- గుంతలోని పేడపైన నీటిలో తడిపిన గోనె సంచిని కప్పాలి
- ప్రతి రెండు రోజులకు గోనెసంచి తీసి గమనించి శుభ్రం చేయాలి. మూడు నెలల పాటు నెలకు ఒకసారి గుంతలోని మిశ్రమాన్ని కలియ తిప్పాలి. 4 నెలలకు సి.పి.పి. తయారవుతుంది.
- సి.పి.పి. ని మట్టి కుండలలో లేదా పింగాణి పాత్రలో చల్లని ప్రదేశంలో 6 నెలలవరకు నిల్వచేయవచ్చు.

**సి.పి.పి. వాడే విధానం**

45 నుండి 65 రోజుల వయస్సు గల సి.పి.పి. ని ఎకరాకు ఒక కేజీ చొప్పున 40 లీటర్ల నీటిలో 20 నిమిషాల పాటు సుడులు తిరుగునట్లు కలిపి మొక్కలకు వాడటం వలన అనేక రకాలైన రోగాలు నివారణ అవుతాయి.

**ఉపయోగాలు**

- భూమిలో మిత్ర సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయి.
- భూమి సారవంతం అవుతుంది.
- రోగాలు, పురుగులు నివారణ అవుతాయి
- సి.పి.పి.తో విత్తన శుద్ధి చేయడం వలన మొలక శాతం పెరుగుతుంది.
- అన్ని రకాల పంటలకు స్ప్రే చేయవచ్చు.

అవగాహన పర్యటనకు వెళ్ళిన మేము ఒక ఎకరా విస్తీర్ణంలో వేసిన కూరగాయల క్షేత్రాన్ని సందర్శించాము. 30% విస్తీర్ణంలో గట్లు ఉన్నాయి. గట్లపై తీగ జాతి పంటలు బీర, కాకర ఉన్నాయి. మడుల నడుమ జనుము, జీలుగ, పెసర, కంది, అనుములు వేసినారు.

40 నుండి 45 రోజుల దశలో వీటిని కోసి, కూరగాయ పంటలు వేసే మడులలో వేసి కలియబెడతారు. 15 రోజుల్లో కుళ్ళి ఎరువుగా ఉపయోగపడుతుంది. 20 రకాల కూరగాయ పంటలు సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్నారు. జిగురు అట్టలు, లింగాకర్షక బుట్టలు ఉపయోగిస్తున్నారు.

శిక్షణలో చాలా మంచి విషయాలు నేర్చుకున్నామని, బయో డైనమిక్ వ్యవసాయ పద్ధతులను సి.పి.పి., బయో డైనమిక్ కంపోస్టు మొదలైన ఎరువులను తయారుచేసి తమ పొలాలలో ఈ పద్ధతులను అమలుచేస్తామని రైతులు చెప్పారు. ఏపిమాస్ తరఫున టింబక్టు సంస్థ వారికి ప్రాజెక్టు మేనేజరు శ్రీ అబ్దుల్ ఖాదర్ ధన్యవాదాలు చెప్పారు. ■

పదిమందినీ కలిపి ఏకాభిప్రాయంతో నడిపించే వారొకరుండాలి; లేకుంటే అన్నిటా భిన్నాభిప్రాయమే , అంతా అస్తవ్యస్తమే

# సహకార విలువలను ప్రతిబింబించిన సదస్సు !

ఏపిమాస్ సి ఇ ఓ, ఎం డి శ్రీ సి ఎస్ రెడ్డి ఆహ్వానిత అతిధిగా ఈ సదస్సులో పాల్గొని, తన అనుభవాలను, అనుభూతులను పంచుకున్నారు. ఆయన ఆంగ్లంలో వ్యక్తం చేసిన అభిప్రాయాలకు యిది తెలుగు అనువాదం.

**మ**హిళా పొదుపు సంఘాల సమావేశం! ఎంత కమనీయ దృశ్యం! ఆద్యంతం ప్రతిచిన్న విషయంలో సైతం వారు కనబరచిన శ్రద్ధ, పాటించిన క్రమ శిక్షణ, అనుసరించిన నియమ నిబంధనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



అది ఏప్రిల్ 20 వ తేదీ. వేదిక వరంగల్లు నగరంలోని బాలాజీ గార్డెన్స్. సమాఖ్య, సహవికాస మొదలైన పేర్లతో సుపరిచితమైన సి డి ఎఫ్ (కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో జరిగిన మహిళా పొదుపు సహకార సంఘాల (డబ్ల్యు టి సి ల) సమ్మేళనం. 30 సమాఖ్యలు (ఏ డబ్ల్యు టి సి లు), 330 పొదుపు సంఘాలు, వాటి అధ్యక్షురాళ్ళు, అకౌంటెంట్లు (గణకులు), సహవికాస ధర్మకర్తలు, ఆహ్వానిత అతిధులు ... మొత్తం దాదాపు 800 మందితో కూడిన సమావేశం! హుందాగా, ముచ్చటగా ముస్తాబైన మహిళలు, అంతటా పండుగ వాతావరణం. ఆ సమావేశంలో పాల్గొనడం నిజంగా ఎంతో ఉత్సాహాన్ని, స్ఫూర్తిని కలిగించే అనుభవం!

నిర్దేశించుకున్న విధంగా సమావేశం కచ్చితంగా ఉదయం 10-45 గంటలకు మొదలై, సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఆ సమావేశంలో పాల్గొన్న వారందరూ, సమావేశం సక్రమంగా జరగడంలో తమ వంతు బాధ్యతను పూర్తిగా నిర్వహిస్తూ, సహకార సూత్రాలకు, విలువలకు సజీవ ఉదాహరణలుగా నిలిచారు.

ఈ మహిళా పొదుపు సంఘాలు, వాటి సమాఖ్యలు కలిపి యిప్పుడు దాదాపు 300 కోట్ల రూపాయలకు ఉమ్మడి యజమానులు. అది ప్రభుత్వాలో, ఏవైనా సంస్థలో యిచ్చింది కాదు, కేవలం వారి సొంత నిధి! వారు పొదుపు చేసుకున్నది, దానిపై వచ్చిన వడ్డీ, బోనస్, డివిడెండ్ ... యిలా అంతా వారి స్వార్జితం. స్వయం నియంత్రణ, స్వపర్యవేక్షణ, కంప్యూటరీకరించిన పారదర్శక జమాఖర్చుల విధానం, ఖాతా పుస్తకాల చక్కని నిర్వహణ ... అన్నీ సువ్యవస్థకు నిలువెత్తు నిదర్శనాలు!

డబ్ల్యు టి సి లకు, ఏ డబ్ల్యు టి సి లకు జనవరితో మొదలై డిసెంబర్‌తో ముగిసే క్యాలెండర్ సంవత్సరమే ఆర్థిక సంవత్సరం. 2022 సంవత్సరానికి గాను ఈ మొత్తం డబ్ల్యు టి సి లు, ఏ డబ్ల్యు టి సి లు 2023 మార్చి-ఏప్రిల్ లోనే తమ వార్షిక సర్వసభ్య సమావేశాలను (ఏ జి ఎం లను)నిర్వహించుకున్నారు.

ఇక ఇప్పుడు జిల్లా స్థాయి ఏ జి ఎం వంతు వచ్చింది, అందుకే ఈ వార్షిక సమ్మేళనం. వసూలు కాని చెల్లింపులు కేవలం 0.1 శాతం మాత్రమే ! అయినాకూడా ఎటువంటి దాపరికం లేకుండా, బకాయిలను చెల్లిం చని ఆ సహకార సంఘాల పేర్లను వారు సమావేశంలో చదివి వినిపించారు. మొత్తం 30 ఏ డబ్ల్యు టి సి ల ప్రతినిధులకు 800 మంది పాల్గొన్న ఈ సమావేశంలో మాట్లాడే అవకాశాన్ని కల్పిం చారు. వారు కూడా ఎంతో ఆత్మవిశ్వాసంతో, బాధ్యతా యుతంగా ప్రసంగించారు.

సహకార సంస్థలు ఏమాత్రం రాజకీయ జోక్యం లేకుండా, స్వార్థ ప్రయోజనాలకు ఎంతమాత్రం తావివ్వ కుండా పూర్తిగా వ్యాపార సంస్థల దృక్పథంతో పనిచేస్తే ఎంతటి ఉత్తమ

నిన్నటి కంటె నేడు ఏ కొంచెమైనా మెరుగుదల లేకుంటే ఆ అనుభవం నిరర్థకం

# తెలంగాణాలో కొత్తగా వంద పీఏసీఎస్‌లు

**రా**ష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్-ప్యాక్స్) విస్తరణకు తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) కసరత్తు చేస్తున్నది. ఇందులో భాగంగానే కొత్తగా 100 ప్యాక్స్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపించింది. ప్రభుత్వ అనుమతి రాగానే కొత్త ప్యాక్స్‌లను ఏర్పాటు చేయనున్నది. రైతులకు రుణాలతోపాటు పలు రకాల సేవలు అందించడంలో ప్యాక్స్‌లు ముందు వరుసలో ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 906 ప్యాక్స్‌లు ఉన్నాయి. కొత్త ప్యాక్స్‌లు ఏర్పాటైతే వీటి సంఖ్య వెయ్యి దాటనున్నది. కొత్త ప్యాక్స్‌ల ఏర్పాటుతో రైతులకు సేవలు మరింత చేరువ కానున్నాయి.

రాష్ట్రంలోని మెజారిటీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ప్రస్తుతం రైతులకు రుణాలు ఇవ్వడం, ధాన్యం కొనుగోలు చేయడం వంటి మూడు, నాలుగు సేవలకే పరిమిత మయ్యాయి. ఈ నేపథ్యంలో ప్యాక్స్‌ను కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ)గా మార్చి రైతులకు సుమారు 25 నుంచి 30 సేవలను అందిం చేలా టెస్కాబ్ కసరత్తు చేస్తున్నది

**రైతులకు మరిన్ని సేవలు..**

అవసరమైన సంఖ్యలో రాష్ట్రంలో ప్యాక్స్ లేవు. ఈ నేపథ్యంలో తొలి దశలో కొత్తగా 100 ప్యాక్సును ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వీటి ఏర్పాటును పూర్తి చేస్తాం. కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీల్లో వీటిని ఏర్పాటు చేయనున్నాం. తద్వారా అక్కడి రైతులకు ప్యాక్స్ సేవలను చేరువ చేయనున్నాం. ప్యాక్స్‌ను కామన్ సర్వీస్ సెంటర్‌గా మార్చేసి 30 వరకు సేవలను రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాం. రైతులకు ఉత్తమ, నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం...

*- కొండూరి రవీందర్‌రావు, టెస్కాబ్ చైర్మన్*

---

ఫలితాలను సాధించవచ్చుననే దానికి సహవికాస సహకార సంస్థలు నిలువెత్తు నిదర్శనం! స్వయం సహాయం, స్వీయ బాధ్యత, స్వయం నిర్వహణ, సంఘటిత కృషి కలగలసిన ఉత్తమోత్తమ వ్యవస్థ అది. శ్రీమతి జయప్రద, శ్రీమతి రేవతి సహవాసిక సారథులు. వీరు సహకార రంగం నుంచే పైకొచ్చినవారు కావడం విశేషం!

రామారెడ్డి గారూ, కీర్తిని మిగిల్చి వెళ్ళిన శశిరేఖా రాజగోపాలన్ గారూ ... మీ దార్శనికతకు, అంకితభావానికి, 30 ఏళ్ళ నిర్విరామ కృషితో సాధించిన ఈ ఫలితాలకు జోహార్లు!

ఇది చాలా గొప్ప సదస్సు! చక్కని నిర్వహణ, చక్కని సమన్వయం, ఈ సదస్సులో ప్రతి నిమిషం సద్వినియోగమే!

ప్రతి మహిళ వాళ్ళు ప్రసంగించిన తీరు, వ్యవహరించిన పద్ధతి సహకార విలువలకు, సిద్ధాంతాలకు సజీవ ఉదాహరణలు. వారు ఎంత ఆత్మవిశ్వాసంతో కనిపించారు, ఉజ్వల భవిష్యత్తుపై వారికి ఎంతటి నమ్మకం, సాధించినదాని



పట్ల ఎంతటి విజయోత్సాహం! ఈ సదస్సులో పాల్గొన్నందుకు నేను నిజంగా చాలా ఆనందించాను. వారి మాటలలో, చేతలలో మిమ్మలను చూడగలిగాను.

మహిళా సాధికారత విభిన్న కోణాలను నేను ఈ రోజు దర్శించగలిగాను. సదస్సులో పాడిన సహకార గీతాలు, స్పష్టమైన ఉచ్చారణతో వాటిని పాడిన తీరు నాకెంతగానో నచ్చాయి. మొత్తంమీద యిది నాకు ఒక గొప్ప అనుభవం ! ముచ్చటపడి నేను వారికి అన్నం వడ్డించాను కూడా! ■

# చిత్తూరు జిల్లాలో సుస్థిరత దిశగా ఎఫ్ పి ఓలు!

(7వ పేజీ తరువాయి)

మొత్తం సభ్యులలో 41% మంది మహిళా రైతులు వున్నారు. అంతేగాకు దాదాపు సన్న మరియు చిన్న కారు రైతులే సభ్యులుగా వున్నారు.

**పాలన:** మొత్తం ఎనిమిది ఎఫ్.పి.ఓల పాలకవర్గంలో 42.0 శాతం మంది మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**సిబ్బంది :** ప్రతి రైతు ఉత్పత్తిదారు సంస్థ కూడా సీఈఓ, అకౌంటెంట్ మొదలగు ఇద్దరు స్వంత సిబ్బందిని నియమించుకొని వ్యాపార మరియు ఇతర నిర్వహణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నది.

**సమావేశాలు & హాజరు :** ప్రతి ఎఫ్.పి.ఓ నెలకు ఒకసారి పాలక వర్గ సమావేశం ఏర్పాటు చేసుకొని సంస్థ కార్యక్రమాల ప్రగతిని సమీక్షించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొనుచున్నవి. గడచిన సంవత్సర కాలములో ఎనిమిది ఎఫ్.పి.ఓలు 90 శాతం సమావేశాలు నిర్వహించడం జరిగింది.

**చట్టబద్ధమైన కార్యక్రమాలు:** ప్రతి ఎఫ్.పి.ఓ కూడా ప్రతి సంవత్సరం ఆడిటింగ్, వార్షిక మహాసభల నిర్వహణ, ఎన్నికలు, రిటర్నులు దాఖలు చేయుట మొదలగు వారిని సకాలములో పూర్తి చేయుచున్నది.

**వ్యాపార లైసెన్సులు :** ఎఫ్.పి.ఓ.లు వ్యాపార కార్యక్రమాలను చేపట్టుటకు ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అమ్ముటకు వ్యవసాయశాఖ నుండి లైసెన్స్‌లు పొంది వివిధ రకాల వ్యాపార కార్యక్రమాలు చేపట్టుచున్నవి.

**మార్కెటింగ్ కార్యక్రమాలు, లాభ నష్టాలు:**

ప్రతిఎఫ్.పి.ఓ నెలసరి నిర్వహణ వ్యయాలు రూ.40 నుండి 50 వేల వరకు వుంటుంది. తాము చేపట్టే వ్యాపార కార్య క్రమాలు ద్వారా లాబాలను గడించి స్వంత నిధులతో సంస్థ నిర్వహణ చేపట్టినట్లయితే స్వయం నిర్వహణ సాద్యమవుతున్నది. ఇప్పటివరకు చేపట్టిన వ్యాపార కార్యక్రమాల పరిమాణము, ప్రస్తుతము సంస్థ వద్ద వున్న మిగులునిధులను క్రింద తెలియజేయడం జరిగింది.

| | ఎఫ్.పి.ఓ. పేరు | వ్యాపార పరిమాణం (రూ.లక్షలలో) | ఏపిమాస్ అందించిన సహాయం (రూ.లక్షలలో) | ఎఫ్.పి.ఓ వద్ద వున్న నికర నిధులు (రూ.లక్షలలో) |
|---|---|---|---|---|
| 1 | మదనపల్లి | 404.46 | 22.23 | 7.29 |
| 2 | నిమ్మనపల్లి | 686.41 | 21.73 | 13.22 |
| 3 | పలమనేరు | 176.58 | 7.35 | 5.72 |
| 4 | రామసముద్రం | 195.59 | 18.89 | 9.84 |
| 5 | వి.కోట | 236.67 | 13.93 | 21.72 |
| 6 | కలికిరి | 179.88 | 8.69 | 11.24 |
| 7 | కురబలకోట | 204.60 | 8.88 | 7.94 |
| 8 | వాల్మీకిపురం | 187.63 | 9.73 | 14.50 |
| | | 2271.82 | 111.43 | 91.47 |

పై పట్టికను పరిశీలించినట్లయితే రైతు ఉత్పత్తిదారు సంస్థల వద్ద చెప్పుకోతగ్గ నిధులు ఉన్నందువలన మరియు వ్యాపార పరిమాణంను బట్టి భవిష్యత్‌లో రైతు ఉత్పత్తిదారు సంస్థలు ఇతరుల సహాయం లేకుండా స్వావలంబన దిశగా ముందుకు సాగుతాయిని చెప్పవచ్చును. ■

# ఎరువులు, విత్తనాల వ్యాపారులపై నిఘా!

**రా**ష్ట్రంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కల్తీని, అనధికార విక్రయాలను అరికట్టేందుకు, డీలర్లు, వ్యాపారులపై నిఘా పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. ఇందుకోసం 'ఆన్ లైన్ లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టమ్' (ఓఎల్ఎంఎస్) ను అమల్లోకి తెచ్చింది. వ్యాపారులు లైసెన్స్‌లు, రెన్యువల్స్‌కు ధరఖాస్తు చేసుకోవడం, అధికారుల అనుమతుల జారీ అన్నీ దీని ద్వారానే జరగనున్నాయి. ప్రతి వ్యాపారి వివరాలు, వారు విక్రయించే ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, వాటి తయారీ కంపెనీలు, అనుమతులు అన్నీ ఇందులో అందుబాటులో ఉంటాయి.

రాష్ట్రంలో ఏటా విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలు రూ.73 వేల కోట్ల మేర జరుగుతున్నాయి. నాలుగు వందల మంది డీలర్లు, రెండు వేలకు పైగా దుకాణాలున్నాయి. విత్తనాల కల్తీ, నకిలీ మందులు, కృత్రిమ కొరతపై తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. జీఎస్టీ సాకుతో చాలామంది వ్యాపారులు బిల్లులు ఇవ్వకుండానే రైతులకు విత్తనాలను విక్రయిస్తున్నారు. నాసిరకం విత్తనాలు, కల్తీ ఎరువుల కారణంగా రైతులు పంట నష్టపోతే బిల్లులు లేవనే కారణంతో వారికి పరిహారమూ అందడంలేదు. లైసెన్సింగ్ విధానం సైతం లోపభూయిష్టంగా ఉంది. ఇప్పటివరకు వ్యాపారులు వ్యవసాయశాఖ మండల కార్యాలయాలకు వెళ్లి లెసెన్స్‌లకు దరఖాస్తు, రెన్యువల్ చేసుకునే విధానం ఉంది. ఈ సందర్భంగా లంచాలు ఇవ్వకపోతే లైసెన్స్‌లను పెండింగ్‌లో పెట్టడం, జాప్యం చేయడం వంటివి జరుగుతున్నాయి. వీటన్నింటిపై అధ్యయనం చేయించిన ప్రభుత్వం.. ఓఎల్ఎంఎస్ పేరిట పకడ్బందీ విధానానికి రూపకల్పన చేసింది.

వ్యాపారులు లైసెన్స్ కోసం ఈ వెబ్ సైట్లో దుకాణం పేరు, యజమాని పేరు, ఇంటి నంబర్, ఫోన్ నంబర్, జీఎస్టీ తదితర వివరాలు నమోదు చేయాలి. రెన్యువల్ కోసం.. ఈ వివరాలతో పాటు ప్రస్తుత లైసెన్స్ నంబర్ పొందుపరచాలి. ఆయా వివరాలను అధికారులు ఆన్ లైన్ లోనే చూసి ఆమోదిస్తారు. అభ్యంతరాలుంటే తిరస్కరిస్తారు. ప్రతి దరఖాస్తుదారుకు ఒక లాగిన్ ఐడీ నంబర్ ఇస్తారు. దీని ద్వారా వారి దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు.

విక్రయాలకు సంబంధించి.. విత్తన వ్యాపారులు తాము ఏ సంస్థ విత్తనాలను విక్రయిస్తామనే వివరాలతో సోర్స్ సర్టిఫికెట్, పురుగు మందుల వ్యాపారులు ఆయా ఉత్పత్తుల కంపెనీల పేర్లతో ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను నమోదు చేయాలి. విక్రయాలు, ఆదాయం వివరాలూ చూపాలి. నమోదు చేసినవి కాకుండా వేరే ఉత్పత్తులు విక్రయిస్తే.. అధికారులు చర్యలు చేపడతారు.

ఏదైనా దుకాణంలో ఉత్పత్తులపై ఫిర్యాదు వస్తే ఆన్‌లైన్లో వివరాల ఆధారంగా అధికారులు దాడులు చేయడంతో పాటు లైసెన్స్‌ల రద్దు, కేసుల నమోదు వంటి చర్యలు తీసుకుంటారు. డీలర్లు, వ్యాపారుల వివరాలు ఈ వైబ్‌సైట్లో రైతులకూ అందుబాటులో ఉంటాయి. ■

## రైతుల కొడుకులను పెళ్ళి చేసుకునే యువతులకు రూ.2 లక్షల నగదు

**క**ర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా, జేడీఎస్ అధినేత, కర్ణాటక మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి ఇచ్చిన ఓ హామీ ఆకట్టుకుంటోంది. రైతుల కొడుకులను పెళ్లి చేసుకునే యువతులకు తమ పార్టీ రూ.2 లక్షల నగదు ప్రోత్సాహం ఇస్తుందని ఆయన ఎన్నికల హామీ ప్రకటించారు.

"రైతుల కొడుకులను పెళ్లాడేందుకు అమ్మాయిలు ఇష్టపడడం లేదంటూ నాకొక పిటిషన్ అందింది. రైతుబిడ్డల వివాహాలను ప్రోత్సహించడం, మన యువకుల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించే చర్యల్లో భాగంగా తమ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపడుతుంది" అని కుమారస్వామి వెల్లడించారు. ■

# ఈ మందులతో పురుగులు చావడం లేదు !

పంటలను ఆశించిన పురుగుల నిర్మూలనకు రైతులు పురుగు మందులు చల్లుతారు. ఈ మందుల పిచికారీతో వివిధ రకాల పురుగులు చచ్చిపోతాయి. అయితే ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలుప్రాంతాల్లో తయారవుతున్న, విక్రయిస్తున్న పురుగు మందులు పంటలను పురుగుల బారి నుంచి కాపాడడంలో ఈ మందులు కనీస ప్రభావం కూడా చూపడంలేదు. ఈ మందులను పిచికారీ చేసినా పంటలకు సోకిన పురుగులు చావడంలేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో విచ్చలవిడిగా కల్తీ పురుగు మందుల అమ్మకాలు జరుగుతున్నాయి.

ప్రముఖ కంపెనీలను పోలిన మందులను తయారుచేసి ఆ ప్యాకెట్లపై చిరునామా కూడా లేకుండా మార్కెటింగ్ చేస్తున్నారు. అయినా అధికారులు తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎప్పటికప్పుడు దుకాణాల్లో తనిఖీలు చేసి కల్తీ, నకిలీ పురుగు మందులను గుర్తించి వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. తనిఖీలను అధికారులు విస్మరిస్తుండటంతో మార్కెట్‌ను కల్తీ, నకిలీ పురుగుమందులు ముంచెత్తుతున్నాయి.

వ్యాపారులు కల్తీ, నకిలీ సరుకును దళారుల వద్ద కొనుగోలుచేసి అధిక ఆదాయం చూసుకుని రైతులకు అమ్ముతున్నారు. తెనాలిలో లైసెన్స్ రద్దయిన వ్యాపారి ఏటా రూ.6 కోట్ల విలువైన పురుగు మందులను అమ్ముతున్నట్లు సమాచారం. ఇందులో సుమారు రూ.2 కోట్ల వరకు మాత్రమే ఒరిజినల్ కంపెనీల మందులను విక్రయిస్తున్నట్లు సమాచారం. మిగిలినదంతా కూడా నకిలీ, కల్తీలే అంటే అతడు ఏ స్థాయిలో వ్యాపారం చేస్తున్నాడో.. అధికారులు ఎంత శ్రద్ధగా పని చేస్తున్నా రో అర్థమవుతుంది.

ఇటీవల విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేసి నకిలీ, కల్తీ మందులను గుర్తించినా కేసు నమోదు చేయకుండా సైలెంట్‌గా సెటిల్ చేసుకున్నట్లు సమాచారం. ఈ దుకాణంలో కల్తీ అని తేలిన మందులలో ఒకటి చెన్నైలో తయారవు తుండగా, మరొకటి హైదరాబాద్‌లో తయారవుతుంది. ఒక శాంపిల్‌లో విషమేలేదని లాబ్‌లో నిర్ధారణైంది. కల్తీ, నకిలీ పురుగు మందుల కారణంగా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు.

తెనాలిలో విషంలేని కల్తీ పురుగు మందులు అమ్ముతున్న నీలిశెట్టి మల్లేశ్వరరావు అనే వ్యాపారి లైసెన్స్‌ను అగ్రి జేడీ నున్నా వెంకటేశ్వరరావు ఇటీవల రద్దు చేశారు. ఇటీవల ఇన్‌చార్జి ఏడీ వెంకటరావు షాపును తనిఖీ చేసి నాలుగు రకాల మందుల్లో శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపగా అందులో రెండు కల్తీ అని నివేదిక వచ్చింది. ఒకదానిలో విషంలేదని, మరో శాంపిల్‌లో 2.5 శాతం విషం ఉన్నట్లు పరీక్షలో తేలింది.

గత ఏడాది మిరపలో నల్ల తామర పురుగు నివారణకు ప్రముఖ కంపెనీ తయారు చేసిన ఎక్స్‌పోనస్ 34 ఎంఎల్ ద్రవ రూపంలో ఉండే పురుగు మందుతో మంచి ఫలితాలు వచ్చాయి. అప్పట్లో ఈ మందు కావాలంటే ప్రజాప్రతినిధులు సిఫార్స్ చేయాల్సి వచ్చింది. దీంతో కల్తీ వ్యాపారులు ఈ ఏడాది రంగంలోకి దిగారు. బయో పేరుతో ఎక్స్‌బోనస్ 35 ఎంఎల్ ద్రవరూప మందు పల్నాడులో తయారు చేయ డానికి లైసెన్స్ పొందారు. కల్తీ మందు తయారీకి రూ.వంద

## శాంపిల్స్ సేకరణలోనూ మాయ!

విత్తనాలు, పురుగుమందులు, ఎరువులలో శాంపిల్స్ సేకరణ మాయగా ఉంది. నిబంధనల ప్రకారం దుకాణాల్లోని అన్ని రకాల్లో శాంపిల్స్ సేకరించాలి. అగ్రి అధికారులు శాంపిల్స్ సేకరణను కూడా షాపు యజమాని ఆదేశాలకు అనుగుణంగా చేస్తున్నారు. అధికారులు షాపు, గిడ్డంగి వద్ద శాంపిల్స్ సేకరించకుండా వ్యాపారులే వాటిని నేరుగా అగ్రి కార్యాలయాలకు తీసుకెళ్తున్నారు.

లోపు ఖర్చవుతోంది. మార్కెట్‌లో దీనిని రూ.1,500 నుంచి రూ.2 వేల చొప్పున అమ్ముతున్నారు. కల్తీ పురుగుమందు వెలుగులోకి వచ్చినా అధికారులు జోక్యం చేసుకోలేదు. దీంతో మార్కెట్‌లో పెద్దఎత్తున కల్తీ పురుగు మందును అమ్మారు. ఎక్స్‌బోనస్ 35 ఎంఎల్ ద్రవరూప మందు ఎక్కడ తయారవుతుందో తెలియదు. పల్నాడులో తయారీ కేంద్రం ఎక్కడో నమోదు చేయలేదు. ఉత్పత్తిదారులకు రాజకీయ నేతల అండ దండిగా ఉన్నట్లు సమాచారం. దీంతో ఈ మందు తయారీదారులపై చర్యలు తీసుకోవడానికి అధికారులు జంకుతున్నారు.

**పల్నాడులో తయారీ ... ఫిరంగిపురంలో అమ్మకం**

మిరపలో నల్లతామర పురుగు నిర్మూలనకు వాడే పురుగుమందును పల్నాడులో తయారు చేస్తున్నారు. బయో పేరుతో అగ్రి కమిషనర్ కార్యాలయం నుంచి లైసెన్స్ పొందారు. అయితే పల్నాడులో ఎక్కడ తయారు చేస్తున్నారో ప్యాకెట్ మీద లేదు.

ఇటీవల ఈ బయో మందును ప్రముఖ కంపెనీ ఒరిజనల్ మందుగా అమ్ముతుండగా ఏ ఓ రమణకుమార్ ఫిరంగిపురం పురుగు మందుల షాపులో గుర్తించారు. దీని ధర రూ.2,300 నుంచి రూ.3 వేలు ఉంది. అదే ప్యాకింగ్‌లో పేరు మార్చి 35 ఎంఎల్ మందును రూ.2 వేల చొప్పున పల్నాడులో తయారీ అని కల్తీ మందును యథేచ్ఛగా అమ్ముతున్నారు. పల్నాడులో తయారీకి లైసెన్స్ ఉన్నట్లు ప్యాకెట్‌పై నమోదు చేశారు.

ఫిరంగిపురంలో వెలుగులోకి వచ్చిన కల్తీ మందును పల్నాడులో కొంతమంది తయారు చేస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. నెల క్రితం కల్తీ పురుగు మందులను గుర్తించినా ఇంతవరకు అధికారులు నోరు మెదపక పోవడంలో ఆంతర్యం అంతుబట్టడం లేదు.

**గుంటూరులో నిషేధిత నువాన్ అమ్మకాలు..**

కేంద్ర ప్రభుత్వం నువాన్ అనే పురుగు మందును రెండేళ్ల క్రితం నిషేధించింది. ఈ మందును ఎక్కడా అమ్మకూడదు. అయినా ప్లాస్టిక్ డబ్బాల్లో నువాన్ పురుగు మందును గుంటూరులోని పలు దుకాణాల్లో యథేచ్ఛగా అమ్ముతున్నారు. నిషేధిత కంపెనీ పేరుతో ఉమ్మడి జిల్లాలో అమ్మకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గుంటూరులోని పట్నంబజారు వ్యాపారులు హైదరాబాద్‌లో నువాన్ పేరుతో తయారవుతున్న కల్తీపురుగు మందును తక్కువ ధరకు తెచ్చి అమ్ముతున్నట్లు సమాచారం. అగ్రి అధికారుల తనిఖీలు నామమాత్రంగా ఉన్నాయి. దీంతో కల్తీ, నకిలీ పురుగు మందులను వ్యాపారులు బహిరంగంగా విక్రయిస్తున్నారు.

**కల్తీ, నకిలీలను అరికడతాం**

జొన్న, మొక్కజొన్నలో చీడపీడల నివారణకు ఉపయోగించే ఇమా మెక్టిమ్ బెంజోయెట్ అనే పురుగు మందు శాంపిల్స్ రెండింటిని తెనాలిలో సేకరించినవాటిని కల్తీగా లాబ్‌లో నిర్ధారించారు. ఒక దానిలో విషమేలేదని లాబ్ పరీక్షల్లో తేలింది. షాపు లైసెన్స్ రద్దు చేశాం. జిల్లా వ్యాప్తంగా అన్ని షాపుల్లో తనిఖీ చేసి కల్తీ, నకిలీలను అరికడతాం.

– నున్నా వెంకటేశ్వర్లు, అగ్రి జేడీ, గుంటూరు

## మునగ సాగుద్వారా ఏటా రూ. 6 లక్షలు!

**మీ**రూ ఏదైనా వ్యాపారం మొదలు పెట్టాలను కుంటున్నారా? మంచి లాభాలు సంపాదించాలను కుంటున్నారా.? అయితే ఈ బిజినెస్ ఐడియా మీకోసమే.. ఈ వ్యాపారంలో ఎలాంటి రిస్క్ ఉండదు. ఈరోజుల్లో చాలామంది వ్యవసాయంపై ఎక్కువగా ఆసక్తి చూపు తున్నారు. మరి మీకు కూడా అదే ఆలోచిస్తుంటే.. ఈ ఐడియా ఫాలో అయిపోండి. మునగ సాగు ద్వారా మీరు మంచి డబ్బులు సంపాదించవచ్చు. ఈ మధ్య కాలంలో మునగకాయలకు డిమాండ్ భారీగా పెరిగింది. మునగ మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే సాంబార్, కొన్ని కూరల్లో మునగను వాడుతుంటారు.

ఈ పంట ద్వారా మీరు నెలకు రూ. 50 వేలు.. ఏడాదికి రూ. 6 లక్షలు సంపాదించవచ్చు. ఈ వ్యాపారానికి తక్కువ పెట్టుబడి సరిపోతుంది. ఒక్కో ఎకరానికి మీరు 1200 మొక్కలు వరకు నాటొచ్చు. అలాగే ఒక్కో మొక్కకు 200 నుంచి 400 వరకు మునగకాయలు కాస్తాయి. ■

# 'మంగు'తో కునారిల్లుతున్న మధురఫలం !

**కో**స్తాలో విజయవాడలోని నున్న మార్కెట్ మామిడికి ప్రసిద్ధి. సీజన్ ప్రారంభంలో నున్న మార్కెట్‌లో బంగినపల్లి రకం సైజును బట్టి టన్ను రూ.30-60వేలు పలికేది. అకాల వర్షాలతో కాయ రాలిపోవడం, తెగుళ్ళు ఉధృతం కావడంతో ప్రస్తుతం టన్ను రూ.10వేల నుంచి రూ.30వేలకు ఒక్కసారిగా పడిపోయింది. అకాలవర్షాలతో మామిడికి మంగు పట్టడం, చీడపీడలు ఆశించమే ఈ పరిస్థితికి కారణం. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నిరుటి కన్నా 20-25%ఉత్పత్తి తగ్గే సూచనలున్నాయి. తెగుళ్ళు, అకాల వర్షాలతో ప్రస్తుతం పెద్దగా నాణ్యత లేని సరుకే మార్కెట్‌కు వస్తోంది. ఫలితంగా ధర సగానికిసగం పడిపోయింది.

గతేడాది నాణ్యమైన బంగినపల్లి రకం టన్ను గరిష్టంగా ధర రూ.లక్షపైన, రెండో రకం టన్ను రూ.50వేల దాకా పలికింది. నిరుడు చిత్తూరు జల్లాలో తోతాపురి రకం మామిడి రూ.50వేల దాకా పలికింది. ఇప్పుడు మార్కెట్‌లో సైజు లేదనే కారణంగా అదే మామిడి ధర రూ. 10 వేలకు పడి పోయింది. మంచి సైజుతో నాణ్యమైన పండ్లు వస్తేనే డిమాండ్ ఏర్పడి, మంచి ధరలతో ఎగుమతులు జరిగే పరిస్థితులు ఉంటాయని ఉద్యానశాఖ అధికారులు చెప్తున్నారు.

2020-21లో కోవిడ్ కారణంగా ఎగుమతులు లేక మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. 2022లోనూ దిగుబడి తగ్గి, నష్టాలు చవిచూశారు. ఈ ఏడాది సీజన్ ఆరంభంలోనే ప్రతికూలతగా ఉందని మామిడి రైతులు వాపోతున్నారు. ఈ ఏడాదైనా ప్రకృతి సహరిస్తేనే రైతులకు ఆదాయం వస్తుంది. లేకపోతే నష్టాలు చవిచూడక తప్పదు.

**దిగుబడిపై దెబ్బ**

రాష్ట్రవ్యాప్తంగా 9.25 లక్షల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. బంగినపల్లి, తోతాపురి, చెరుకురసం, సువర్ణరేఖ, నీలం రకాల మామిడి ఏపీలో అధికంగా సాగవుతుంది. ఇందులో చిత్తూరు, తిరుపతి ప్రాంతంలో తోతాపురి రకం, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, కడప, ఎన్టీఆర్, కాకినాడ జిల్లాల్లో బంగినపల్లిరకం, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతంలో సువర్ణరేఖ రకం మామిడి పండుతున్నాయి.

రాష్ట్రంలో ఏటా సగటున 35-40లక్షల టన్నుల మామిడి దిగుబడి వస్తుంది. కానీ ఈ ఏడాది పంట దిగుబడి తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన 25-30 లక్షల టన్నులలోపే ఉత్పత్తి వచ్చే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది పూత దశలోనే మంచు కారణంగా తోటలకు తెగుళ్ళు ఆశించాయి.

పూత దశలో అవసరమైన బెట్ట వాతావరణం ఉన్నా.. గత నెల రోజులుగా అకాల వర్షాలు, వడగండ్లు, పిడుగుల కారణంగా తోటలు దెబ్బ తిన్నాయి. చీడపీడలకు వర్షాలు తోడయ్యేసరికి పూత రాలిపోవడం, కాయ నాణ్యత లేకపోవడం, దిగుబడి తగ్గడం జరుగుతోందని చెప్తున్నారు. ప్రతికూల వాతావరణంతో మామిడి కాయలపై తేనె బంక, మంగు, తామర పురుగు ఆశించడంతో దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. దిగుబడి తగ్గితే రిటైల్ మార్కెట్‌లో మామిడి ధరలు పెరిగే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం డజను రూ.360దాకాచెప్తున్నారు. నిరుడు సైజును బట్టి డజను రూ.400నుంచి రూ.700వరకు పలికాయి.

**ఎగుమతులు ప్రశ్నార్థకమే...**

రాష్ట్రంనుంచి మామిడి పండ్ల ఎగుమతులు పెద్దగా పెరగడం లేదు. ఉత్పత్తికి, ఎగుమతికి పొంతనలేదు. ఈ ఏడాది ప్రతికూల వాతావరణంతో పంట నాణ్యత తగ్గి, ఎగుమతులు ప్రశ్నార్థకమయ్యే పరిస్థితులు మరింతగా కనిపిస్తున్నాయి. అయితే సాధారణంగా మామిడి ఎగుమతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరుగుతుంటాయి.

వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ (ఎపెడా) ద్వారా నేరుగా ఏటా వెయ్యి టన్నుల మామిడి ఎగుమతి జరుగుతుంది.వ్యాపారుల ద్వారా మరో 10-20 వేల టన్నుల వరకు ఎగుమతి అవుతాయి. కిసాన్ రైళ్లు,

సంబంధ బాంధవ్యాలు బలపడడానికి కావలసింది వారి మాటలు వినగలిగే చాకచక్యం

# మామిడి తోటలో కోళ్ళ పెంపకంతో లక్షల సంపాదన!

**ఈ** రోజుల్లో అందరికీ ఉద్యోగాలు దొరకడం అనేది అసాధ్యంగా మారింది. ఈ నేపథ్యంలో కొందరు నిరుద్యోగులు తమకు తామే స్వయంగా ఉపాధిని ఏర్పరచుకుంటున్నారు. వారు సొంత ప్రతిభతో ఉద్యోగాలలో సంపాదించే దానికి పది రెట్లు ఎక్కువ సంపాదిస్తున్నారు.



తెలంగాణాలోని మహబూబాబాద్ జిల్లా కురవి మండలం, స్టేషన్ గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన రాజేష్ అనే గ్రాడ్యుయేట్ కూడా ఉద్యోగాల కోసం ట్రై చేసి విసిగి పోయాడు. చివరికి వ్యాపారం మొదలు పెట్టాలను కున్నాడు. అనుకున్నదే తడవుగా తమ గ్రామంలో ఉన్న మామిడి తోటను లీజుకు తీసుకొని అందులో మేలుజాతి కోళ్ళను పెంచడం ప్రారంభించాడు.

ఈ కోళ్ళపెంపకం కోసం రెండేళ్ళలో 6 లక్షలు పెట్టుబడి పెట్టాడు. కాగా ఆ కోళ్ళను అమ్మగా అతనికి 15 లక్షల రూపాయలు వచ్చాయి. అంటే, కేవలం రెండేళ్ళలో అతడికి ఏకంగా తొమ్మిది లక్షల లాభం వచ్చింది. ఈ రోజుల్లో ఏ ఉద్యోగం చేసినా రెండేళ్ళలో ఇంత మొత్తంలో డబ్బులు వెనకేసుకోవడం కష్టమే! కానీ వ్యాపారాల్లో లాభాలు చాలా అధికంగా ఉంటాయని రాజేష్ కథే నిదర్శనంగా నిలుస్తోంది.



రాజేష్ ఒక్కొక్క కోడిపిల్లను 12 నెలల పాటు పెంచుతాడు. అందుకు అతనికి ఏడు వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. తర్వాత అతను ఒక్కో కోడిపై మూడు, నాలుగు వేల రూపాయల లాభం చూసుకొని అమ్ముతున్నాడు.

ఒకప్పుడు ఉపాధి దొరకక ఎంతో కష్టపడిన ఈ గ్రాడ్యుయేట్ ఇప్పుడు తనతో పాటు ఐదుగురికి జీవనోపాధి అందించే స్థాయికి ఎదిగాడు. చదువుకి తగ్గ ఉద్యోగం దొరకకపోయినా తాను చేస్తున్న పనిలో తనకు సంతృప్తి లభిస్తోందని అంటున్నాడు.

రాజేష్ ప్రస్తుతం మామిడి తోటలో ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన పెరు జాతితో పాటు ఆషిల్, కాకి, నెమలి, డేగ, పచ్చ కాకి, రసంగి, మైల, స్వేతంగి జాతులను పెంచుతున్నాడు.

మొత్తంగా 15 రకాల జాతి కోళ్ళను పెంచుతూ మంచి ఉపాధిని ఏర్పరచుకున్నాడు. అలాగే నిరుద్యోగులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. రాజేష్ దగ్గరికి కోళ్ళను కొనుగోలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా ఎందరో వస్తుండడం గమనార్హం. ■

---

కార్గో విమానాల ద్వారా ఎగుమతి చేయాల్సి ఉంటుంది. కానీ కిసాన్ రైళ్లు కేవలం ముంబై, ఢిల్లీకే పరిమితం అవుతున్నాయి. తూర్పు, మధ్య దేశాలకు ఎగుమతి జరిగితేనే మామిడి రైతులకు మంచి ధర లభించే అవకాశం ఉంటుంది.

భౌగోళిక గుర్తింపు పొందిన బంగినపల్లి రకం మామిడిని అమెరికా, చైనా, జపాన్, ఇంగ్లాండ్, తూర్పు మధ్య, యురోపిన్ దేశాలకు ఎగుమతి చేస్తే రైతుకు 25-30 దాకా అదనపు ధర లభిస్తుంది. కానీ ఎగుమతులకు అవసరమైన మౌలిక వసతులు తగినంతగా లేక ఎగుమతులు పుంజుకోవడం లేదు. ■

# తెలంగాణాలో 117 శాతం పెరిగిన సాగు విస్తీర్ణం !

ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, గడిచిన ఏడేండ్లలో ఏకంగా 117 శాతం సాగు వృద్ధి జరిగిందని ఆ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది. వ్యవసాయ, నీటిపారుదల రంగాలకు సంబంధించి ఆ రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

తెలంగాణలో 2014-15 సంవత్సరంలో 62.48 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కాగా, 2020-21లో అది 1.35 కోట్ల ఎకరాలకు పెరిగింది. అంటే ఏడేండ్లలో 72.52 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరగడం విశేషం. ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ, చెక్‌డ్యాంల నిర్మాణం వంటి కార్యక్రమాలు పంటల సాగు విస్తీర్ణం పెరుగుదలకు దోహదం చేశాయి.

సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ఏకంగా రూ. 1.61లక్షల కోట్లు వెచ్చించింది. కాళేశ్వరం ద్వారా 18.25 లక్షల ఎకరాలు, సీతారామ ప్రాజెక్టు ద్వారా 3.87 లక్షల ఎకరాలు, జే చొక్కారావు దేవాదుల ద్వారా 5.58 లక్షల ఎకరాలు, భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2.03లక్షల ఎకరాలు, కల్వకుర్తి ప్రాజెక్ట్ ద్వారా 4.24 లక్షల ఎకరాలు, జవహర్ నెట్టెంపాడు ద్వారా 2 లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయి. పాలమూరు-రంగారెడ్డి, దేవాదుల ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇవి కూడా పూర్తయితే మరో 15.91 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.

**మిషన్ కాకతీయ, చెక్‌డ్యాంలు**

మిషన్ కాకతీయ పథకం ద్వారా రూ.5,349 కోట్లతో సుమారు 27 వేల చెరువులను, కుంటలను ప్రభుత్వం బాగు చేసింది. ఫలితంగా గడిచిన ఐదేండ్లలో 8.93 టీఎంసీల నీటిని నిల్వచేసి 15.05 లక్షల ఆయకట్టుకు నీరందించింది. రూ.3,850 కోట్లతో 1,200 చెక్ డ్యాంలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో ఇప్పటికే 638 చెక్ డ్యాంల నిర్మాణం పూర్తయింది. 562 చెక్ డ్యాంల పనులు చివరిదశలో ఉన్నాయి. మైక్రో ఇరిగేషన్ కింద 20.35 లక్షల ఎకరాలు సాగవుతున్నది. గడిచిన ఆరేండ్లలో భూగర్భ జలమట్టం 4.14 మీటర్లు పైకి పెరిగింది. ■

# ఆయకట్టు చివరి భూములకు నీటికోసం రైతుల వేడుకోలు

ఓపక్క వేసవిని మించిన మండుటెండలు, మరో పక్క ఆరుతడులకు నీరు అందక కళ్ళముందే పంటలు ఎండుముఖం పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆరు తడులకు నీరు అందిస్తున్నామని చెబుతున్నా సక్రమంగా దిగువకు నీరు చేరుతున్న దాఖలాలు కనిపించటంలేదు. దీంతో రైతులు నానా అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొంది. గుంటూరు జిల్లా పర్చూరు నియోజకవర్గం ఆయకట్టు చివరి భూములు కావటంతో సక్రమంగా నీరు అందుతున్న పరిస్థితులు కనిపించటం లేదు. దీంతో అందుబాటులో ఉన్న నీటితో ఆరుతడులు అందించేందుకు రైతులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు మాత్రం పంటలకు సరిపడ నీటిని వారబందీ ప్రకారం అందిస్తున్నామని చెబుతున్నా సక్రమంగా అచరణకు నోచుకోవటం లేదని రైతులు అంటున్నారు. ఆయకట్టు చివరి భూములు కావటం, మరోపక్క నీటి పరిమాణం అంతంత మాత్రంగా ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు సాగర్ కాలువలు అభివృద్ధి నోచుకోక చిల్లచెట్లు ముళ్ళపొదలతో దర్శనం ఇస్తుండటంతో మూలిగే నక్కపై తాటికాయ పడిందన్న చందాన రైతుల పరిస్థితి నెలకొంది. సాగర్ కాలువలను అభివృద్ధి చేసి ప్రధాన కాలువ వద్ద నీటి పరి మాణం పెంచి సరఫరా చేస్తే తప్ప పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరిగే పరిస్థితులు కానరావటం లేదు. ■

# పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంత తపన !

పర్యావరణ పరిరక్షణకోసం నల్లగొండ పట్టణానికి చెందిన శ్రీ మిట్టపల్లి సురేశ్ గుప్తా విశేష కృషి చేస్తున్నారు. ఉద్యోగాన్ని వదిలేసి, కుటుంబాన్ని పక్కన పెట్టి పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి క్షణం పనిచేస్తున్నారు. ఉదయం 5 గంటలకు లేచి, మార్కెట్‌కు వెళ్ళి, అక్కడ ప్లాస్టిక్ కవర్లతో ఎవరు ఎదురుపడినా, వారికి ఓ జూట్ బ్యాగ్ / క్లాత్‌సంచి ఇవ్వడంతో ఆయన దినచర్య ప్రారంభం అవుతుంది. ఇక



పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే వారిని శాలువాతో సత్కరించడం ఆయన ప్రత్యేకత. అంతేకాదు. భూగర్భ జలాల పెంపునకు సొంతంగా ఇంకుడు గుంతులు తవ్వించడం, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్స హించడం, చేనేత వస్త్రాల వినియోగంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా గుప్తా పనిచేస్తున్నారు. తాను కూడా చేనేత బనియన్, ధోవతి ధరించడం ప్రారంభించారు. ఇవన్నీ చేస్తున్న ఆయనేం కోటీశ్వరుడు కాదు. ఉద్యోగాలు చేయగా వచ్చిన డబ్బునంతా లక్ష్యం కోసమే ఖర్చు చేశారు. ప్రస్తుతం కుటుంబ బాధ్యతలను భార్యకు అప్పగించి... దాతలను వెతికి, సమయానికి దొరక్కపోతే అప్పుచేసి మరీ తన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

**మలుపు తిప్పిన సంఘటన**

2008లో ఒక ఆవు చెత్త కుప్పలో వేసిన ఆహార పదార్థాలతో పాటు ప్లాస్టిక్ కవర్లను తినడం గుప్తా చూశారు. ఆ ఆవుకు ఆరోగ్యం దెబ్బతిని ఆపరేషన్ చేయవలసి వచ్చినప్పుడు దాని కడుపు నిండా ప్లాస్టిక్ పదార్థాలు ఉండడం చూసి చలించిపోయారు. ప్లాస్టిక్ వల్ల జీవరాశికి ప్రమాదం పొంచి ఉందని అప్పుడే గ్రహించారు. దాని వాడకాన్ని తాను నిషేధించలేను కాబట్టి కనీసం వినియోగాన్ని అయినా తగ్గించేందుకు తన వంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. నాటి నుంచి ఎక్కడ ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాలు జరిగినా, పండుగలు జరిగినా అక్కడికి వెళ్ళి ప్లాస్టిక్‌ను వాడొద్దని ప్రచారం చేయడం ప్రారంభించారు.

**ఉద్యోగాన్ని వదిలేసి..**

1999లో నల్లగొండలో ఇంటర్నెట్ సెంటర్ నడుపుతున్న సురేశ్‌గుప్తా వద్దకు ఏపీఆర్ఎల్పీ ప్రాజెక్టు ఉద్యోగులు వస్తుండేవారు. తర్వాత తమ ప్రాజెక్టులో పని చేసేవారు కావాలని వారు గుప్తాను తీసుకున్నారు. కొన్ని రోజుల అనంతరం హైదరాబాద్‌కు రావాలని చెప్పడంతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేశారు. తర్వాత నల్లగొండలోనే ఒకటి రెండు ఉద్యోగాలతో పాటు 2013 నుంచి 2017 వరకు నల్లగొండ సుధా బ్యాంకు మేనేజర్‌గా పని చేశారు.

## ప్లేటు, గ్లాసు సంచిలోనే....

పర్యావరణంపై ప్రచారం చేసేందుకు అనేక ప్రాంతాల్లో తిరగవలసిరావడంతో మోటారు సైకిల్ వాడక తప్పడం లేదు. అది వెలువరించే పొగతో వాతావరణం కలుషితం అవుతోంది. అందుకే నాకు నేనే శిక్ష వేసుకున్నా. చెప్పులు లేకుండా తిరగాలని నిర్ణయించుకున్నా, ఇక నేను తినే ప్లేటు, నా గ్లాసు సంచిలోనే ఉంటుంది. ఎక్కడికి వెళ్లినా నా ప్లేట్లోనే భోజనంచేస్తా. పర్యావరణ. పరిరక్షణ కోసం జీవితాంతం పని చేస్తా.

**– మిట్టపల్లి సురేశ్ గుప్తా**

**ఉద్యోగాన్ని వదిలేసి..**

1999లో నల్లగొండలో ఇంటర్నెట్ సెంటర్ నడుపుతున్న సురేశ్ గుప్తా వద్దకు ఏపీఆర్ఎల్పీ ప్రాజెక్టు ఉద్యోగులు వస్తుండేవారు. తర్వాత తమ ప్రాజెక్టులో పని చేసేవారు కావాలని వారు గుప్తాను తీసుకున్నారు. కొన్ని రోజుల అనంతరం హైదరాబాద్‌కు రావాలని చెప్పడంతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేశారు. తర్వాత నల్లగొండలోనే ఒకటి రెండు ఉద్యోగాలతో పాటు 2013 నుంచి 2017

వరుకు నల్లగొండ సుధా బ్యాంకు మేనేజర్‌గా పని చేశారు.

పర్యావరణ పరిరక్షణకోసం పని చేస్తూనే ఈ ఉద్యోగాలన్నీ చేశారు. అయితే తాను చేస్తున్నది సరిపోదని, ఈ దిశగా మరింత కృషి చేయాలనే ఉద్దేశంతో బ్యాంకు ఉద్యోగాన్ని వదిలేసి, పూర్తిగా పర్యావరణ పరిరక్షణకే అంకితం మైనారు.

**నీటి పరిరక్షణ పైనా శ్రద్ధ**

ఓసారి ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన.. వర్షపు నీరు వృథాగా పోతుండటాన్ని గమనించి సొంత డబ్బుతో ఇంకుడు గుంతలను తవ్వించారు. భవిష్యత్ అవసరాలకు నీటిని పరిరక్షించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అంతేకాదు జీవనోపాధి కరువైన చేనేత కార్మికులను ఆదుకోవాలని, చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. మరోవైపు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

**షాక్ తగిలినా.. కోలుకుని..**

సురేశ్ గుప్తా తన కుటుంబ బాధ్యతను పూర్తిగా గెస్ట్ లెక్చరర్‌గా పనిచేసే తన భార్య కల్పనపైనే మోపారు. ఆ విధంగా దొరుకుతున్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు ఎక్కడ జరిగినా, తనకు ఆహ్వానం లేకపోయినా అక్కడికి వెళ్లిపోయేంత ప్రేమికుడిగా మారిపోయారు.

అయితే 2018 మే 22వ తేదీన రోజున జరిగిన ఓ సంఘటన తన కుటుంబాన్ని విషాదంలో ముంచెత్తుతుందని ఆయన ఊహించలేదు. వార్షిక పరీక్షల చివరి రోజు కావడంతో ఇంజనీరింగ్ చదువుతున్న పెద్ద కుమారుడు ప్రణీత్‌ను తీసుకువచ్చేందుకు హైదరాబాద్ కు బయలుదేరిన గుప్తా.. అతని వద్దకు వెళ్లకుండా స్థానికంగా వరల్డ్ ఎర్త్ డే కార్యక్రమం వద్దే ఆగిపోయారు. అదే సమయంలో కొడుక్కి యాక్సిడెంట్ అయిందని, చనిపోయాడని ఫోన్ వచ్చింది. ఆ షాక్ నుంచి కోలుకోవడానికి గుప్తాతో పాటు కుటుంబానికి చాలా రోజులు పట్టింది. ■

## ఆనెల పని ఈ చిట్కాలతో సరి !

**పా**దాలపై ఆనెలు .... చాలా మందిని వేధించే సమస్య ఇది. మృత కణాలు పేరుకుపోవడం, బాక్టీరియా, అధిక రాపిడి ఇలా రకరకాల కారణాల వల్ల పాదాలపై ఆనెలు ఏర్పడతాయి.

ఈ ఆనెలు బాధను కలిగించడమే కాదు నడిచే సమయంలో అసౌకర్యాన్ని కూడా కలిగిస్తాయి. అందుకే వీటిని తగ్గించుకునేందుకు ఆయింట్‌మెంట్లు, లోషన్లు వాడుతుంటారు.

అయితే కొన్ని న్యాచులర్ టిప్స్ పాటిస్తే చాలా సులభంగా ఈ ఆనెలను నివారించుకోవచ్చు.

- ముందుగా కొన్ని తులసి ఆకులను తీసుకుని మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. ఆ పేస్ట్‌లో ఆముదం కలిపి ఈ మిశ్రమాన్ని ఆనెలు ఉన్న చోటు అప్లై చేయాలి. ఇలా రాత్రి నిద్రించే ముందు చేసి ఉదయాన్ని గోరు వెచ్చని నీటితో పాదాలను శుభ్రం చేసుకోవాలి. ఇలా ప్రతి రోజు చేస్తే క్రమంగా పాదాలపై ఉన్న ఆనెలు తగ్గు ముఖం పడతాయి.
- అలాగే యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే కలబంద కూడా ఆనె కాయలను నివారిస్తుంది. ముందు కలబంద నుంచి గుజ్జు తీసుకుని ఆనెలు ఉన్న ప్రాంతంలో బాగా పట్టించాలి. రెండు లేదా మూడు గంటల పాటు వదిలేసి ఆ తర్వాత చల్లటి నీటితో పాదాలకు శుభ్రం చేసుకోవాలి. ఇలా చేసినా మంచి ఫలితం ఉంటుంది.
- ఇక ఉల్లి కూడా పాదాలపై ఏర్పడిన ఆనెలకు చెక్ పెడతాయి. ముందు ఉల్లిపాయ నుంచి రసం తీసుకోవాలి. ఇప్పుడు బకెట్ గోరు వెచ్చగా ఉండే నీటిని తీసుకుని అందులో ఉల్లిపాయ రసం వేసి కలపాలి. ఇప్పుడు ఈ నీటిలో పాదాలకు ఇరవై నిమిషాల పాటు ఉంచి. ఆ తర్వాత క్లీన్ చేసుకోవాలి.


ఇలా ప్రతి రోజు చేసినా కూడా ఆనెలు క్రమంగా తగ్గు ముఖం పడతాయి. ■

# భార్యాభర్తలకు నెలకు రూ.10 వేలు అందించే అటల్ పెన్షన్ !

**అ**వ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు, ముఖ్యంగా వృద్ధులకు ఆదాయ భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.

ఈ పథకాన్ని 2015 బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారు. ఆ తర్వాత 2015 మే 9న కోల్‌కతాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ స్కీమ్‌ను ప్రారంభించారు. వీటితో పాటు మరో రెండు స్కీంలను కూడా ప్రారంభించారు.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన వంటి బీమా పథకాలను ప్రారంభించారు. ఇటీవల వీటి ప్రీమియం చార్జీలను కూడా పెంచారు. ఇక అటల్ పెన్షన్ యోజన విషయానికి వస్తే.. పదవీ విరమణ అనంతర జీవితం కోసం స్వచ్ఛందంగా పొదుపు చేసుకునేలా ఈ స్కీం ప్రోత్సహిస్తోంది. 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల మధ్య వయసు గల భారతీయ పౌరులు ఎవరైనా.. ఈ స్కీమ్ కింద తమ పేరును నమోదు చేసుకునే అర్హత ఉంటుంది.




60 ఏళ్లు వయసు నిండిన నాటి నుంచి ఈ స్కీమ్ కింద నెలకు రూ. 1000 నుంచి రూ.5000 కనీస పింఛను లభిస్తుంది. పై మూడు పథకాల్లో ఎక్కువగా అటల్ పెన్షన్ యోజన బాగా ప్రాచుర్యం పొందింది. 2021-22లో ఈ స్కీమ్‌లో 64 లక్షల మంది చేరారు. ఇప్పటికే ఈ స్కీమ్‌లో చేరిన వారి సంఖ్య 4కోట్లుగా నమోదు కావడం విశేషం. ఈ స్కీమ్‌లో భార్యాభర్తలు ఇద్దరూ చేరొచ్చు. ఇద్దరికీ 60 ఏళ్ళ వయసు నుంచి నెలకు రూ.5 వేల చొప్పున పెన్షన్ వస్తుంది. అంటే దంపతులిద్దరికీ కలిపి ఈ స్కీమ్ ద్వారా నెలకు రూ.10 వేల పెన్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. వయసు ఎంత తక్కువగా ఉన్నప్పుడు ఈ స్కీమ్‌లో చేరి, పొదుపు చేస్తే అంత ఎక్కువ లాభం వస్తుంది.

అటల్ పెన్షన్ యోజనలో 18 ఏళ్లు ఉన్నప్పుడు చేరితే నెలకు రూ.42 నుంచి రూ.210 వరకు చెల్లించాల్సి ఉంటుంది. వయసు పెరుగుతున్న కొలది ఈ మొత్తం పెరుగుతూ ఉంటుంది. అటల్ పెన్షన్ స్కీమ్ కింద కనీసం 20 ఏళ్లు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. నెలవారీ, త్రైమాసికం, అర్ధ వార్షికం చొప్పున పెన్షన్ స్కీమ్‌లో కంట్రిబ్యూషన్స్ చేయొచ్చు. అన్ని జాతీయ బ్యాంకులు ఈ స్కీమ్‌ను అందిస్తున్నాయి. ఈ బ్యాంకుల వెబ్‌సైట్‌కి వెళ్లి, అటల్ పెన్షన్ అకౌంట్‌ను తెరవవచ్చు.

ఆన్ లైన్‌గా లేదా బ్యాంకుల వద్ద అటల్ పెన్షన్ దరఖాస్తు ఫామ్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిని డౌన్‌లోడ్ చేసుకుని, అవసరమైన సమాచారమంతా నింపాలి. అప్లికేషన్ ఫామ్‌ను నింపిన తర్వాత... బ్యాంకు వద్ద ఈ ఫామ్‌ను సమర్పించాల్సి ఉంటుంది.

మొబైల్ నెంబర్‌తో పాటు.. ఆధార్ కార్డు ప్రతిని కూడా ఇవ్వాలి. అప్లికేషన్‌ను ఆమోదించిన తర్వాత మీకు 'కన్‌ఫర్మేషన్ మెసేజ్' వస్తుంది. రూ.1000 పింఛన్ రావాలంటే.. నెలకు రూ.42 కంట్రిబ్యూట్ చేయాల్సి ఉంటుంది. ఇలా రూ.5 వేల పెన్షన్ కోసం నెలకు రూ. 210 కంట్రిబ్యూట్ చేయాల్సి ఉంటుంది.

అదే త్రైమాసికంగా రూ. 626, అర్థవార్షికంగా రూ. 1,239 కంట్రిబ్యూట్ చేయాల్సి ఉంటుంది. నామినీకి ఏక మొత్తంలో రూ. 8.5 లక్షలు చెల్లిస్తారు. ఈ రకంగా భార్యాభర్తలకు నెలకు రూ. 10 వేలు పెన్షన్ పొందే అవకాశం ఉంటుంది. ■

# ఆయిల్ పామ్ కాదు... చెరకు సాగు ముఖ్యం

ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రం పరిధిలో చెరకు బాగా పండేది. 1930 దశకంలోనే నిజామాబాద్ జిల్లా బోధన్ దగ్గర ఆనాటికి ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలో నెలకొల్పారు. ఆ తర్వాత కాలంలో జహీరాబాద్, మెదక్, మెట్‌పల్లి ప్రాంతాలకు కూడా నిజాం షుగర్స్ లిమిటెడ్ విస్తరించింది.

1960 దశకంలో సహకార రంగంలోనూ అనేక షుగర్ ఫ్యాక్టరీలు వచ్చాయి. ప్రైవేట్ రంగంలో ఖండసారీ చక్కెర మిల్లులు ఉండేవి. లక్షలాది ఎకరాలలో రైతులు చెరకు పంట పండించేవారు. వేలాది శ్రమ జీవులకు కూలిపని దొరికేది. వేలమంది కార్మికులు చక్కెర పరిశ్రమలో ఉపాధి పొందేవారు. బెల్లం కూడా విస్తృతంగా తయారయ్యేది.

1991లో నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు ప్రవేశపెట్టాక తెలంగాణ రాష్ట్రంలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలను కూడా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టారు. ఇప్పుడు అతి తక్కువ ఫ్యాక్టరీలు మాత్రమే మన రాష్ట్రంలో మిగిలాయి. అవి పూర్తిగా ప్రైవేట్ రంగంలో ఉన్నాయి. నాటుసారా వినియోగానికి బెల్లం ఉపయోగిస్తున్నారనే పేరున రాష్ట్రంలో బెల్లం ఉత్పత్తిని నిషేధించారు.

దశాబ్దాల పాటు చెరకు పండించిన రైతులు ఫ్యాక్టరీలు మళ్ళీ తెరవాలని సంవత్సరాల పాటు ఉద్యమాలు చేసి అలసిపోయి ఇతర పంటల వైపు మళ్లిపోయారు. కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు.

ఇప్పుడు రాష్ట్ర ప్రజల గృహ అవసరాలకు, ఇతర వాణిజ్య అవసరాలకు చక్కెర, బెల్లం ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నాం. తెలంగాణ రాష్ట్ర ఉద్యానశాఖ, 'నారం' సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రజల ఆహార ఉత్పత్తుల వినియోగాన్ని, వారి ఆహార అలవాట్ల ప్రాతిపదికన అధ్యయనం చేసి 2017లో విడుదల చేసిన నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఒక్కొక్కరు సగటున నెలకు 890 గ్రాములు చక్కెర వినియోగిస్తున్నారు. సగటున మనిషికి నెలకు కిలో చక్కెర వినియోగం అంచనా వేసుకుని చూస్తే, రాష్ట్ర ప్రభుత్వ తాజా అంచనాల ప్రకారం రాష్ట్రంలో జనాభా 3,75,00,000 కాబట్టి, సంవత్సరానికి సుమారు 4,50,000 టన్నుల చక్కెర అవసరం. సుమారుగా టన్ను చెరకుకు 10 శాతం రికవరీ రేటు చొప్పున క్వింటాలు (100 కిలోల) చక్కెర వస్తుంది. అంటే 4,50,000 టన్నుల చక్కెర కోసం 45,00,000 టన్నుల చెరకు అవసరం.

కానీ మన రాష్ట్రంలో చెరకు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతున్నది. 2020-21 సంవత్సరంలో కేవలం 23,25,000 టన్నుల చెరకు మాత్రమే పండింది. రాష్ట్ర అవసరాల కోసం కనీసం రెండు లక్షల ఎకరాలలో చెరకు పంట పండించాల్సి ఉంటుంది. ఎక్కువ విస్తీర్ణంలో చెరకు వేసి, మనం ఎంత చక్కెర ఉత్పత్తి చేసినా, ఎగుమతి చేసే అవకాశాలు కూడా తక్కువే. అంతర్జాతీయ మార్కెట్‌లో క్వింటాలు చక్కెర ధర చాలా తక్కువగా 2500-3000 రూపాయల మధ్య మాత్రమే ఉంటున్నది.

నిజానికి చెరకు నుండి చక్కెర ఉత్పత్తితో చక్కెర కర్మాగారాలకు పెద్దగా మిగులు ఏమీ ఉండదు. చెరకు రైతులకు చెల్లించే ధర, ఫ్యాక్టరీ నిర్వహణ ఖర్చులలో కొంత భాగం మాత్రమే చక్కెర అమ్మకాల ద్వారా వస్తుంది. చెరకు క్రషింగ్‌లో వెలువడే మొలాసిస్, చెరుకు పిప్పి, ప్రెస్‌మడ్ లాంటి ఉప ఉత్పత్తుల ద్వారా మాత్రమే కంపెనీలకు నిజంగా లాభం వచ్చేది.

ఈ ప్రక్రియలో భాగంగానే ఇథనాల్ తయారీ యూనిట్లు కూడా చక్కెర ఫ్యాక్టరీలకు అనుబంధంగా ఉంటే మాత్రమే ఆ ఫ్యాక్టరీ నిర్వహణ నష్టాలు లేకుండా ఉంటుంది. అలా అని ఇథనాల్ ఉత్పత్తి కోసమే చెరకు పండించాలను కున్నా, మన దగ్గర సాగు నీళ్ళు చాలా ఖరీదైనవి కాబట్టి అది కూడా సుస్థిరమైనది కాదు. అందుకే మనం పొదుపుగా మన రాష్ట్ర అవసరాల మేరకే చెరకు పండించుకోవాల్సి ఉంటుంది.

దేశవ్యాప్తంగా సగటు చెరకు దిగుబడిలో కూడా తీవ్ర వ్యత్యాసాలున్నాయి. తమిళనాడులో అత్యధికంగా హెక్టారుకు 101.5 టన్నుల దిగుబడి ఉంటే, మధ్యప్రదేశ్‌లో కేవలం 59.5 టన్నులు మాత్రమే ఉంది. అఖిల భారత సగటు కూడా హెక్టారుకు 77.9 టన్నులు మాత్రమే. చక్కెర సగటు రికవరీలో కూడా వ్యత్యాసం ఉంది. ఒక క్వింటాలు చెరకు నుండి వచ్చే చక్కెర శాతాన్ని రికవరీ శాతం అంటారు. ఉత్తరప్రదేశ్‌లో సగటు రికవరీ 9.2 శాతం కాగా, బీహార్‌లో 6.1 శాతం మాత్రమే. అఖిల భారత సగటు 10.88 శాతం. ఆంధ్రప్రదేశ్‌లో సగటు రికవరీ 7.1 శాతంగా ఉంది. చక్కెర రికవరీ ఆధారంగానే రైతులు సరఫరా చేసే చెరకుకు ధర చెల్లిస్తారు.

ఉదాహరణకు 2021–22 సంవత్సరానికి 10 శాతం రికవరీ రేటు ఉన్న చెరకుకు క్వింటాలుకు 290 రూపాయలు FRP (fair and remunarative price)గా ప్రకటించారు. అంటే టన్ను చెరకుకు 100 కిలోల చక్కెర వస్తే అప్పుడు రైతుకు టన్నుకు 2900 రూపాయలు ధరగా చెల్లిస్తారు. రికవరీ రేటు పెరిగిన కొద్దీ ప్రతి 0.1 శాతానికి 2.90 రూపాయలు అదనంగా చెల్లిస్తారు.

రికవరీ రేటు తగ్గిన కొద్దీ ప్రతి 0.1 శాతానికి ధరలో 2.90 రూపాయలు తగ్గుతుంది. ప్రస్తుతం జాతీయ సగటు 10.88 శాతం ఉంది కనుక, అంత రికవరీ రేటు వచ్చిన షుగర్ ఫ్యాక్టరీలలో రైతులకు క్వింటాలుకు 315.5 రూపాయలు, టన్నుకు 3155 రూపాయలు ధర వచ్చే అవకాశం ఉంది.

మన దేశంలో సాధారణంగా చెరకుకు ధర నిర్ణయించి చెల్లిస్తారు కానీ, కొన్ని దేశాలలో చక్కెర అమ్మకం, మొలాసిస్ అమ్మకం ద్వారా వచ్చే మొత్తం రెవెన్యూలో కూడా రైతులకు వాటా పంచుతారు. థాయిలాండ్‌లో చక్కెర అమ్మకం ద్వారా ఆదాయంలో 70 శాతం, ఫిలిప్పీన్స్‌లో 70 శాతం, ఇండోనేషియాలో 66 శాతం, ఆస్ట్రేలియాలో 67 శాతం రైతులకు చెల్లిస్తారు. అమెరికాలో చక్కెర, మొలాసిస్ కలిపి వచ్చే అమ్మకాల ఆదాయంలో 63 శాతం, దక్షిణాఫ్రికాలో 64 శాతం, ఫిజీ దేశంలో 75 శాతం రైతులకు చెల్లిస్తారు. బ్రెజిల్‌లో చక్కెర, ఇథనాల్ అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయంలో – చక్కెర ఆదాయంలో 59.5 శాతం, ఇథనాల్ ఆదాయంలో 62.1 శాతం రైతులకు చెల్లిస్తారు. అటువంటి పద్ధతి మన దగ్గర కూడా అమలు చేయాలి.

ప్రతి సంవత్సరం చెరకు సాగు ఖర్చులు పెరిగి పోతున్నాయి. అయితే ఎఫ్ఆర్‌పి ప్రకటించేటప్పుడు స్వామినాథన్ కమిషన్ సూచించినట్లు సమగ్ర ఉత్పత్తి ఖర్చులు (సి2) కాకుండా పంట సాగు ఖర్చులు (ఏ2+ఎఫ్ఎల్) ఆధారంగా ఎఫ్ఆర్‌పి ప్రకటిస్తున్నారు. దీనివల్ల రైతు సాగు భూమికి, రైతు పొలంపై స్థిర పెట్టుబడికి ఏ విలువా కట్టడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో చెరకు సాగు చేయడానికి అవసరమైన భూములు ఉన్నాయి. సాగు నీరు కూడా గతంలో కంటే ఎక్కువగా అందుబాటులో ఉంది. మన వాతావరణానికి అనువుగాని ఆయిల్ పామ్ లాంటి పంటల సాగును ప్రోత్స హించడం మానేయాలి. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా చెరకు సాగును చేపట్టవచ్చు.

మిగిలిన పంటలతో పోల్చినప్పుడు చెరకు సాగుకు ఎక్కువ నీరు అవసరమై నప్పటికీ, ఆయిల్ పామ్ సాగుకు అవసరమైనంత నీళ్ళు పట్టవు. పైగా చెరకు సంవత్సరం లేదా 16 నెలల పంట. మన రాష్ట్ర చక్కెర, బెల్లం అవసరాలకు అనుగుణంగా చెరకు పండించుకుని స్థానిక మార్కెట్‌లో ఒక బ్రాండ్‌గా అమ్ముకోవచ్చు.

దశాబ్దాల నాటి నుంచీ చెరకు పండుతున్న జిల్లాలలో రైతులను ప్రోత్సహించి మళ్ళీ చెరకు సాగుకు మళ్లించవచ్చు. రాష్ట్ర సలహా ధర, లేదా ఉప ఉత్పత్తుల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయంలో రైతులకు తగిన వాటా ప్రాతిపదికన రైతులకు ధర చెల్లించవచ్చు. మన రాష్ట్రంలో చెరకు సాగుకు అవుతున్న సమగ్ర ఉత్పత్తి ఖర్చులను లెక్కించడం ద్వారా, రైతులు నష్టపోకుండా ధర ప్రకటించాలి. ప్రభుత్వ రంగంలో లేదా సహకార రంగంలో ఆయా జిల్లాలలో చెరకు ఫ్యాక్టరీలను నెలకొల్పాలి. జహీరాబాద్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కొనసాగించాలి. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ యంత్రాలు ఇప్పుడు చెరకు క్రషింగ్‌కు పనికి రాకపోవచ్చు. అదే ప్రాంతంలో మళ్ళీ కొత్త పరిశ్రమను

# ఇలా మందులు వేసుకుంటే బోలెడు అనారోగ్యాలు !

**పా**డైపోయిన ఆరోగ్యం చక్కబడటానికి చాలామంది మందులు వాడతారు. 30 ఏళ్ళు కూడా నిండకనే రోజూ ఏదో ఒక సమస్యతో ట్యాబ్లెట్ మింగుతున్న వాళ్ళు చాలామంది ఉన్నారు. షుగర్, బీపీ, థైరాయిడ్, విటమిన్ల లోపం ఇలా చెబితే మందులవాడకం నెలవారీ ఇంటిసరుకుల లిస్టుకు ఏమీ తీసిపోదు. అయితే మందులు ఎలా వేసుకున్నా మనకు బాగైపోతుందేని అనుకుంటే మాత్రం పొరపాటే..

చాలామంది భోజనం చేయగానే మంచి నీటితో మందులు వేసుకుంటారు. ఉద్యోగాలు చేసేవారు, బయట ప్రయాణాలు చేసే సమయంలోనూ, మరికొన్ని సందర్భాలలో నీటికి బదులుగా పాలు, జ్యూస్లు, ఇతర పానీయాలతో మందులు వేసుకుంటారు. అయితే ఇది చాలా తప్పని, మందులు అలా వేసుకుంటే జబ్బులు తగ్గడంమాట అటుంచితే... బోలెడు అనారోగ్యాలు కొత్తగా పుడతాయని అంటున్నారు.

ఇంతకీ మందులు వేసుకోవడానికి సరైన మార్గం ఏది? మందులు చక్కగా పని చేయాలంటే ఏంచేయాలి? తెలుసుకుంటే.....

చాలామందికి రాత్రి పడుకునే ముందు పాలతో ట్యాబ్లెట్స్ వేసుకునే అలవాటు ఉంటుంది. మరికొందరు ఆహారం తినలేక పాలు తాగి ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. పాలు ఆరోగ్యానికి ప్రయోజనకరమైనవి అయినా అవి యాంటీ బయాటిక్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. పాలలో కాల్షియం, మెగ్నీషియం, మినరల్స్, ప్రొటీన్లు ఉంటాయి. ఇవి మందులతో కలిపినప్పుడు మెడిసిన్స్‌పై ప్రభావాన్ని చూపుతాయి. అందుకే వైద్యులు పాలతో మెడిసిన్స్‌తో తీసుకోకూడదని చెబుతారు.

మనం తీసుకునే మందులు ఏవైనా అనారోగ్యాన్ని తగ్గించి మనల్ని శక్తివంతుల్ని చెయ్యాలి. కానీ బయటకు వెళ్ళినప్పుడు, ప్రయాణాల్లో ఉన్నప్పుడు చాలామంది శీతల పానీయాలతో ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. ఈ కూల్‌డ్రింక్స్ తయారీకి రసాయనాలు వాడటం వల్ల వాటితో మందులు కలిస్తే అవి పని చేయవు. పైపెచ్చు సైడ్‌ఎఫెక్టుకు దారి తీస్తాయి. ఆకుకూరలు ఎంతో గొప్ప ఆరోగ్యాన్ని ఇస్తాయి. అయితే భోజనం తరువాత మందులు వేసుకోవాల్సిన వారు విటమిన్స్‌తో అధికంగా ఉండే ఆకుకూరలు తినకూడదట. వీటిలో పాలకూర, బ్రకోలీ, మొలకలు, ఆవ ఆకు, క్యాబేజీ మొదలైనవి ఉన్నాయి.

మద్యపానం అలవాటు ఉన్నవారు బీపీ, షుగర్ టాబ్లెట్లను ఒకోసారి మద్యంతో కలిపి వేసుకుంటారు. కొన్ని మందులు ఇలానే వేసుకుంటారు. ఇలా తీసుకునేవారి కాలేయం చాలా తొందరగా దెబ్బ తింటుంది. ట్యాబ్లెట్స్‌ను ఎప్పుడూ గోరు వెచ్చని నీటితో వేసుకోవాలి. భోజనం చేసిన వెంటనే కాకుండా ఒక పది నిమిషాలు ఆగి వేసుకోవాలి. ట్యాబ్లెట్స్ వేసుకున్న తరువాత కాసేపు విశ్రాంతి తీసుకోవాలి. ఇలా చేస్తే తీసుకున్న మందులు బాగా పని చేస్తాయి. ■

---

నెలకొల్పాలి. చక్కెర పరిశ్రమ రంగంలో వచ్చిన నూతన టెక్నాలజీని అంది పుచ్చుకుని కొత్త పరిశ్రమలను నెలకొల్పాలి. సారంగాపూర్ ఎన్‌సిఎస్‌ఎఫ్‌ను సహకార రంగంలో ఆధునిక యంత్రాలతో పునరుద్ధరించాలి. అన్నిచోట్లా చెరకు నుండి వచ్చే ఉప ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమలను నెలకొల్పాలి. మొలాసిస్, ప్రెస్‌మడ్, బగాస్ (చెరకు పిప్పి) లాంటి ఉప ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి ధరలు ఉన్నాయి.

ఈ ప్రక్రియలో ఇథనాల్ ఉత్పత్తికి కూడా తగిన ఏర్పాట్లు చేసుకుని పెట్రోలియం ఉత్పత్తుల కోసం సరఫరా చేయాలి. బెల్లం ఉత్పత్తిపై నిషేధం పూర్తిగా ఎత్తేయాలి. రైతులు బెల్లం వండి మార్కెట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. చెరకు రైతుల సహకార సంఘాలను పునరుద్ధరించి, వాటి ఆధ్వర్యంలో రైతులు చెరకు సాగు చేయడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలి. చెరకు రైతులకు అవసరమైన పెట్టుబడులను బ్యాంకుల నుండి పంట రుణాలుగా ఇప్పించాలి. ■

# తబలా మాంత్రికురాలు అనురాధా పాల్ !

ఉస్తాద్ అల్లారఖా, జాకీర్ హుసేన్, శంకర్ ఘోష్.. తబలా విద్వాంసులనగానే వీళ్ల పేర్లే వినిపిస్తాయి. వాళ్లతో పాటుగా ఖ్యాతి గడించారు అనురాధా పాల్. ప్రపంచంలోనే తొలి మహిళా తబలా విద్వాంసురాలామె!

ముంబయిలో అనురాధా పాల్ కచేరీ! దానికి హాజరైన చిత్రకారుడు ఎంఎఫ్ హుసేన్ కచేరీ పూర్తయ్యాక ఆమెను కలిసి 'రేపు మీ ఇంటికి వస్తా' అని చెప్పేసి వెళ్లారట. అన్నట్టుగానే కలిసి నా 'గజ్‌గామిని' సినిమాకి నువ్వే నేపథ్య సంగీతమివ్వాలి అన్నారట. మాధురీ దీక్షిత్ నటించిన సినిమా అది. 'నా వల్ల అవుతుందా' అన్నా ఆయన పట్టుబట్టి ఆమెను ఒప్పించారట. ఆ సినిమా అంతా అనురాధ ఒక్కరే తబలా వాయిస్తూ రీ రికార్డింగ్ చేశారు. ప్రపంచంలో ఒక స్త్రీ తబలా వాయిస్తూ రీ రికార్డింగ్ పూర్తి చేసిన సినిమా అదొక్కటే అంటారు సంగీత పండితులు.

అనురాధా పాల్.. పుట్టింది ముంబయి. ఆమెలోని సంగీత జ్ఞానాన్ని అమ్మమ్మ సరోజ్‌బెన్ గుర్తించి శాస్త్రీయ సంగీత శిక్షణలో చేర్పించారు. హిందుస్థానీ, కర్ణాటక సంగీతాలను ఒకేసారి నేర్చుకున్న ఆవిడ గాత్రానికి తోడుగా వాయిస్తున్న తబలాపై మనసు పారేసుకున్నారు. 'ఆడపిల్లలు సితార్, వీణ, వయొలిన్ వంటివి నేర్చుకోవాలి, తబలా అబ్బాయిలకి' అని ఎందరన్నా పట్టుబట్టి నేర్చుకున్నారామె. ప్రముఖ తబలా విద్వాంసుల వద్ద శిక్షణ తీసుకొని 14 ఏళ్లకే సంగీత కచేరీల్లో ప్రముఖులతో వేదిక పంచుకొనే స్థాయికెదిగారు.

'ఉస్తాద్ అల్లారఖా, జాకీర్ హుసేన్ వంటి వారికి శిష్యురాలినవ్వడం అదృష్టం. కళ పట్ల గౌరవం, క్రమశిక్షణ వారి నుంచే నేర్చుకున్నా. గంటల తరబడి సాధనుండేది. శారీరక సామర్థ్యమూ తప్పనిసరే! ఇది మగవారి కళంటూ చాలామంది నిరుత్సాహ పరిచేవారు. సహనంతో, అంకిత భావంతో కృషి చేస్తే ఏదైనా సాధించొచ్చన్న అమ్మానాన్నల ప్రోత్సాహమే నడిపింది. ప్రపంచంలోనే తొలి మహిళా తబలా మాస్ట్రోగా నిలిపింది' అనే అనురాధ మ్యూజిక్‌లో ఎంఏ చేశారు. హార్వర్డ్, న్యూ ఇంగ్లండ్ వంటి ఎన్నో విశ్వవిద్యాలయాల్లో శిక్షణిస్తున్నారు.

30 దేశాల్లో అయిదువేల కచేరీలిచ్చిన ఈమె 40 రకాల వాద్యాలను వాయించగలరు. 'అనూరాధ పాల్ కల్చరల్ అకాడమీ' నిర్వహిస్తూ దేశవిదేశాల్లో శిష్యులను సంపాదించు



కున్నారు. రాష్ట్రపతి అవార్డు సహా 108కిపైగా పురస్కారాలను అందుకున్నారు. ఈ క్రమంలో లింగ వివక్ష, అవమానాలు, ఎన్నో ఇబ్బందులూ ఎదుర్కొన్నారు.

'నా శక్తికి విలువివ్వండి. మహిళనని మెచ్చుకోలులో వాటా ఇవ్వకండి' అనే ఈమె మహిళా విద్వాంసులతో 'స్త్రీ శక్తి' అనే బ్యాండ్‌ను ఏర్పాటు చేసి 27 ఏళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శనలిస్తున్నారు. క్లాసికల్‌కు వెస్టర్న్ జత చేస్తూ 'రీచార్జ్', సుఫోరే, తబలా సింగ్ స్టోరీస్ బ్యాండ్‌లనీ ప్రారంభించారు. పలు చలన చిత్రాలు, లఘు చిత్రాలు, మ్యూజిక్ ఆల్బమ్స్‌కు సంగీతాన్ని సమకూర్చారు.

'15 ఏళ్లప్పుడు గురువు ఉస్తాద్ జాకీర్ హుసేన్‌తో కలిసి, 16 ఏళ్లకు పండిట్ జస్రాజ్‌జీ భజనలు పాడుతుంటే సహ వాద్యంగా, ఉస్తాద్ సుల్తాన్‌ఖాన్‌తో కలిసి వేదిక పంచుకోవడం, పండిట్ రవిశంకర్‌తో జుగల్‌బందీ తీపి జ్ఞాపకాలు' అంటారామె. ■

# ఎన్నో వ్యాధులను ముందే సూచించే దంతాలు !

**దం**తాలు బాగుంటేనే ఆహారాన్ని మంచిగా నమిలి మింగడంతో త్వరగా జీర్ణమై శక్తి వస్తుంది. దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటున్నారు దంత వైద్యులు. మనదేశంలో చాలా మంది ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేస్తారు. పలు వ్యాధుల ప్రారంభ సంకేతాలు, లక్షణాలను ముందుగా గుర్తిస్తే అరికట్టవచ్చు. దంత వైద్యుడే తరచూ ఇలాంటి లోపాలు మొట్టమొదట కనిపెడతారని అంటున్నారు ప్రముఖ దంత వైద్యనిపుణులు, మేఘనా ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రతాప్‌కుమార్.



మన దేశంలో అన్ని వయస్సుల వారు అనేక దంత సమస్యలు ఎదుర్కొంటున్నారని, దంత సమస్యలు ఇంత తీవ్రస్థాయిలో ఉన్నప్పటికీ చాలా తక్కువ మందికి దీని మీద అవగాహన ఉంటుందని చెబుతున్నారు. అవగాహన లోపం, కొన్ని రకాల అపోహలతో కూడా కొంతమంది చికిత్స మానుకొని దంత సంరక్షణపై నిర్లక్ష్యం చేస్తున్నారు.

ఆర్థిక కారణాలు, వైద్యులు అందుబాటులో లేకపోవడం కూడా మరో కారణంగా చెప్పవచ్చు. కానీ ప్రస్తుతం దంత వైద్య చికిత్సలో చాలా మార్పులు వచ్చాయి. నూతన చికిత్సా విధానంతో తక్కువ నొప్పి.. ఎక్కువ సౌకర్యవంతంగా మారాయి. ఇప్పుడు పుట్టిన పిల్లల నుంచి పెద్ద వారి వరకు దంత సమస్యలు అధికమవుతున్నాయి. దీనికి ప్రధాన కారణం బ్రష్ చేసుకునే విధానం, తినే ఆహారంపై సరైన శ్రద్ధ వహించకపోవడంతో దంతాలు పాడవుతున్నాయి.

**పుప్పిపళ్ళు రాకుండా..**

చికిత్స కన్నా నివారణ ఉత్తమం. పళ్లు పుచ్చిపోయాక చికిత్స కన్నా ముందు జాగ్రత్తగా నివారించడం మిన్న. చిన్న పిల్లలకు ఫిట్ అండ్ ఫిషర్ సీలెంట్స్ ద్వారా పుప్పళ్లు రాకుండా నిరోధించవచ్చు. ఇది సూక్ష్మక్రిములను పంటి లోపలికి వెళ్లకుండా రక్షణ కవచంగా పనిచేస్తాయి.

**టీత్ వైటింగ్**

మన పళ్లు తెల్లగా ఉంటే మనం నలుగురిలో హాయిగా నవ్వగలుగుతాం. ఫ్లోరోసిస్, ఇతర కారణాలతో పంటిపై గోధుమ రంగు మచ్చలు, చారలు ఏర్పడతాయి. వీటిని వీటెల్ బ్లీచింగ్ పద్ధతి ద్వారా తొలగించి పళ్లను తెల్లగా, అందంగా మెరిసేలా చేయవచ్చు.

**లింగల్ ఆర్థో డొంటిక్స్**


ఎత్తు, వంకర పళ్ల సవరణకు పూర్వం మెటల్‌క్లిప్స్ ఉపయోగించేవారు. ఈ మెటల్‌క్లిప్స్ పెట్టుకొని చాలా మంది బయటికి వెళ్లేందుకు అసౌకర్యంగా ఫీలయ్యేవారు. ఇందులో పళ్ల వెనుక భాగంలో క్లిప్స్ అమర్చి ఎత్తు, వంకర పళ్లను సవరిస్తారు.

**సింగిల్ విజిట్ ఎన్‌డొంటిక్స్**

ఇంతకుముందు రూట్‌కెనాల్ థెరపీకి మూడు నాలుగు సార్లు దంత వైద్యుడిని సంప్రదించాల్సి వచ్చేది. కానీ ఆధునిక పరిజ్ఞానంతో కేవలం ఒకే విజిట్‌లో ఆర్సీటీ పూర్తి చేయవచ్చు. ఇది చాలా సులువైన, సౌకర్యమైన పద్ధతి. దీంతో చాలా సమయం వృథా కాకుండా చూసుకోవచ్చు.

**స్మైల్ డిజైనింగ్**

ముత్యాల్లాంటి పళ్ల వరుస కలిగి ఉండాలని, తమ నవ్వు ఇతరులను ఇట్టే ఆకర్షించాలని నేటి యువత కోరు కుంటున్నది. ఇప్పుడు దంత వైద్యంలో స్మైల్ డిజైనింగ్‌కు బాగా ఆదరణ పెరిగింది. ఇది యువతకు వరంలా మారింది.



పళ్లు,చిగుళ్లు, నోటి ఎముక కు కొద్దిపాటి మార్పులు చేసి వళ్ల సైజును, ఆకృతిని, మీ నవ్వుని మీకు కావాల్సి నట్లుగా తీర్చిదిద్దుకోవడమే ఈ స్మైల్ డిజైనింగ్. ఏ వయస్సు వారైనా స్మైల్ డిజైనింగ్ చేయించుకొని అందమైన చిరునవ్వుని పొందవచ్చు.

**డెంటల్ ఇంప్లాంట్స్**

ఆధునిక వైద్య రంగం బోసి నోటికి చెల్లు చీటి రాసింది. ఎందుకంటే ఇప్పుడు 'డెంటల్ ఇంప్లాంట్స్' పరిజ్ఞానంతో పళ్లు ఊడిపోయిన చోటే చాలావరకు సహజమైన పంటితో సమానంగా అంతే ధృడంగా అంతే మన్నికగా అంతే సౌక్యరంగా శాశ్వతంగా ఉండిపోయే దంతాన్ని సృష్టించగలుగుతున్నారు.

**సౌకర్యం సుస్థిరం**

పక్క పళ్లను ముట్టుకోకుండా, పన్ను ఊడినచోటే కొత్తగా కృత్రిమ దంతాన్ని అమర్చే విధంగా సమర్ధ విధానమే డెంటల్ ఇంప్లాంట్స్. ఇందులో దంతం ఊడినచోటే ఎముకలోకి ఒక మర సీల వంటి ఇంప్లాంట్‌ను బిగించి అది స్థిరంగా కుదురు కున్న తర్వాత దాని మీద దంతాన్ని అమరుస్తారు. ఒకసారి ఇంప్లాంట్ బిగిస్తే అది తీసుకొని పెట్టుకునే అవసరం లేదు. అది పూర్తి సహజమైన దంతంలా శాశ్వతంగా ఉండి పోతుంది. అందుకే ఇంప్లాంట్స్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పెరిగింది.

**దంతాలను డొనేట్ చేయలేం**

మానవుని శరీరంలో అత్యంత కీలమైనవి దంతాలు. ఇతరులకు వారి స్మైల్‌ను తెలియజేసేవి దంతాలే. మొత్తం 32 పళ్లు ఉంటేనే అందంగా కనిపిస్తారు. శరీరంలోని అవయవాలను డొనేట్ చేయొచ్చు. కానీ దంతాలను డొనేట్ చేసినట్లు చరిత్రలో ఎక్కడా లేదు. దంతాలను రక్షించుకోవడం అందరి బాధ్యత. ముఖ్యంగా గుజ్జు పదార్థాలను తిన్న తర్వాత దంతాలను శుభ్రం చేసుకోవాలి.

**–డాక్టర్ ప్రతాప్, డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్**

■



తహసీల్దారుతో మాట్లాడుతున్న డీహెచ్‌వో రవిచంద్ర, బోదేషావలి

# పీలేరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కోసం సన్నాహాలు

ఎన్నికల హామీగా మిగిలిపోయిన ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు ఎట్టకేలకు కార్యరూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది. పీలేరు మండలం వేపులబైలు, దొడ్డిపల్లె, ముదుపులవేముల పంచాయతీల్లో విస్తరించి ఉన్న ఏపీఐఐసీ లేఔట్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుకు 30 ఎకరాల భూమి అవసరమని, వెంటనే భూమిని గుర్తించమని జిల్లా ఉన్నతాధికారులు పీలేరు తహసీల్దారును ఆదేశించారు.


జిల్లా ఉద్యాన శాఖాధికారి శ్రీ రవిచంద్ర ఈ మేరకు పీలేరు తహసీల్దారు శ్రీ రవిని కలిసి భూముల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా డీహెచ్ఓ శ్రీ రవిచంద్ర, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శ్రీ బోదేషావలి విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు పరిధిలో దాదాపు రూ.300 కోట్లతో మామిడి, జామ, దానిమ్మ, బొప్పాయితో పాటు మరికొన్ని పండ్ల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, అది పీలేరులో కార్యరూపం దాల్చనుందని తెలిపారు.

త్వరలోనే వాటి పనులు ప్రారంభమవుతాయని, ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటైతే ఈ ప్రాంతంలోని రైతాంగ పంటలకు మంచి ధరలు లభించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

■

# కాఫీ ప్రియులకు కానుకగా 'తినే' కప్పులు !



*కాఫీ తాగి, కప్పును తినేసే సరికొత్త ఆవిష్కరణకు పూనుకున్నారు విశాఖపట్టణానికి చెందిన తమ్మినేని జయలక్ష్మి. డిస్పోజబుల్ కప్పులతో ఆరోగ్యానికీ, పర్యావరణానికీ జరుగుతున్న హానిని అరికట్టడం కోసం తన వంతు కృషిలో భాగంగా 'ఎడిబుల్ కప్స్' ను రూపొందిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారావిడ. ఆంధ్రజ్యోతి 'నవ్య'లో ప్రచురితమైన ఆ వినూత్న విశేషాలు ఆంధ్రజ్యోతి సౌజన్యంతో 'మహిళా సాధికారత' పాఠకులకోసం ...*

ఎడిబుల్ కప్స్ ముందు నుంచీ ఉన్నవే! అయితే వాటి తయారీలో ఉపయోగించే పదార్థాల పట్ల నాకు కొంత వ్యతిరేకత ఉంది. సాధారణంగా ఎడిబుల్ కప్స్ తయారీలో ఎక్కువగా మైదాను ఉపయోగిస్తూ ఉంటారు. కానీ అంతకంటే ఆరోగ్యకరమైన పదార్థాలతో ఎడిబుల్ కప్స్‌ను తయారు చేయాలనే ఆలోచనతో, పరిశోధన చేయడం మొదలు పెట్టాను. ఇలా ఎడిబుల్ కప్స్ పట్ల నాకు ఆసక్తి ఏర్పడడానికి కారణం కొవిడ్ లాక్‌డౌన్. ఆ సమయంలో కొవిడ్ లాక్ డౌన్‌తో ప్రైవేటుస్కూల్లో నా టీచరు ఉద్యోగానికి బ్రేక్ పడింది. దానికి తోడు మావారు కూడా జబ్బున పడ్డారు. దాంతో కుటుంబం గడవడం ఇబ్బందిగా మారింది. ఆ సమయంలో స్వయంగా ఏదైనా వ్యాపారం చేయాలనే ఆలోచన వచ్చింది. అయితే టీ టైమ్ ఫ్రాంచైజీ తీసుకుందామని మొదట్లో భావించాను. అందుకోసం చేసిన పరిశోధనలో నాకు ఎడిబుల్ కప్స్ గురించి తెలిసింది. వాటిని ఎలా తయారుచేస్తున్నారో తెలుసుకోవడం కోసం హైదరాబాద్, బెంగుళూరు వెళ్లి అక్కడి మిషనరీస్, కప్పుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను స్వయంగా గమనించాను. ఐస్‌క్రీమ్ కోన్స్ తయారీకి మైదాను ఉపయోగించినట్టే, కప్పులకూ మైదాను ఉపయోగిస్తున్నట్టు గ్రహించాను. కానీ అలా ఒకే పదార్థాన్ని వాడితే కోన్స్‌కూ, కప్పుకూ తేడా ఏముంటుంది?

**ప్లాస్టిక్ మీద యుద్ధంతో...**

ఎడిబుల్ కప్స్ తయారీతో డిస్పోజబుల్ కప్పుల వాడకాన్ని తగ్గించాలనేది నా లక్ష్యం. పైగా మావారి అనారోగ్యానికి కూడా ప్లాస్టిక్ ప్రధాన కారణం.

అలాంటప్పుడు ఆరోగ్యానికి మేలు కలిగించే పదార్థాలతోనే ఎడిబుల్ కప్పులను తయారుచేయాలనేది నా ఉద్దేశం. అందుకోసం సొంత రెసిపి తయారీ మొదలుపెట్టాను. రాగి పిండి, బియ్యం పిండితో ప్రయోగాలు మొదలుపెట్టాం. ఆ క్రమంలో 50 నుంచి 70 వేలు నష్టపోయాను. అయితే మైదా పిండి జోడించకుండా కప్పులను తయారుచేయడం సాధ్యపడలేదు. అయితే మిగతా ఎడిబుల్ కప్పుల్లా కాకుండా అతి తక్కువ మైదా పిండి, ఎక్కువ రాగి, బియ్యం పిండ్లు, కార్న్‌ఫ్లోర్, షుగర్, డాల్డాలను ఉపయోగించి కప్పులను తయారుచేయగలిగాం. ఇలా తయారైన కప్పులు కాఫీ లేదా టీలను కనీసం 20 నిమిషాల పాటు కారిపోకుండా ఉంచగలుగుతున్నాయి.



మాది శ్రీకాకుళం జిల్లా, దూసి. తర్వాత వైజాగ్‌లో స్థిరపడ్డాం. మావారు శ్రీనివాసరావు ప్రస్తుతం ఆటొమోటివ్‌లో అకౌంట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. మా పిల్లలు ముగ్గురు. పాప పూజిత ఎమ్‌బిఎ పూర్తి చేసి ఉద్యోగం చేస్తోంది. పెద్దబ్బాయి హర్షవర్ధన్ ఇంజనీరింగ్ చేస్తున్నాడు. చిన్నబ్బాయి శ్రీవర్ధన్ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు.



## సవాళ్లూ ఉన్నాయి

ఎడిబుల్ కప్స్ తయారీకి ఉపయోగించే మిషనరీ విడిభాగాలు అంత త్వరగా దొరకవు. ఈ పనిలో ఉపయోగపడే వర్కర్లు ఇప్పటికే ఐస్‌క్రీమ్ కోన్స్ తయారీలో ఐదేళ్ల అనుభవం ఉన్నవాళ్లే! అయితే వీళ్లకు ఎడిబుల్ కప్స్ తయారీలో శిక్షణ ఇచ్చి, వాళ్లను ఉపయోగించుకుంటున్నాం. కప్స్ తయారీ ప్రక్రియలో భాగంగా 50 కిలోల మిషనరీని పైకి లేపి దించుతూ ఉండాలి. అన్నిటికంటే ముఖ్యంగా నేను అనుకున్న విధంగా ఆరోగ్యకరమైన ఎడిబుల్ కప్స్ రెసిపి కోసం కనీసం నెల రోజులు కష్టపడ్డాను. ప్రతి రోజూ వేర్వేరు కొలతలతో ముడి పదార్థాలను కలుపుతూ, ఎడిబుల్ కప్స్‌ను రూపొందించేవాళ్లం. అలా ఒకసారికి 15 కిలోల మిశ్రమాన్ని తయారుచేసుకుని, కప్పులు తయారు చేయలేక పోతే, ఆ మిశ్రమమంతా వృథా అయిపోతూ ఉండేది. అలా ఎంతో నష్టం జరుగుతూ ఉండేది.

చివరకు మిగతా పదార్థాలకు అతి తక్కువ మైదాను జోడించి దృఢమైన కప్పులు తయారుచేయడానికి నాకు నెల రోజులు పట్టింది. ప్రారంభంలో యూట్యూబ్ ఎ.పి ఛానల్ ద్వారా ప్రచారం మొదలుపెట్టాం. అలా డీలర్లు కొనడం మొదలుపెట్టారు. కొనుగోళ్లు జరుగుతున్నప్పటికీ ప్రజలు వీటి పట్ల అంతగా ఆసక్తిని ప్రదర్శించడం లేదు. ఎడిబుల్ కప్స్‌లో కూడా వాళ్లు రుచిని కోరుకుంటున్నారు. కాబట్టి ప్రస్తుతం చాక్లెట్, వెనిల్లా, స్ట్రాబెర్రీ, ఇలైచీ ఫ్లేవర్లలో కూడా కప్పులను తయారుచేస్తున్నాను. 60, 80 మిల్లీమీటర్ల పరిమాణాల్లో ఉండే ఈ కప్పులు రెండున్నర నుంచి మూడున్నర రూపాయల ధరను కలిగి ఉంటాయి. ప్రస్తుతం నెలకు 20 నుంచి 30 వేల కప్పుల ఆర్డర్లను అందుకుంటున్నాం. గుజరాత్, ఛత్తీసఘడ్, ఢిల్లీ, ముంబయి, కర్నాటక, చెన్నై, హైదరాబాద్‌ల నుంచి ఆర్డర్లు అందుతున్నాయి.

**పేపర్ కప్పుల వాడకం విపరీతంగా పెరిగిపోతోంది. వీటిలో హైడ్రోఫోబిక్ లేయర్ ఉంటుంది. వేడి వేడి టీ పోసిన వెంటనే కప్పులోని ఆ లేయర్ కరిగి, పొట్టలోకి చేరుకుంటుంది. ఇది ఎంతో ప్రమాదకరం. నిజానికి ఆ లేయర్ దాల్డాతో తయారైనదై ఉండాలి. ఒరిజినల్ పేపర్ కప్పులు ఇలాగే తయారవుతాయి. కానీ ప్రస్తుతం మార్కెట్లో ఎక్కువగా వాడుకలో ఉన్న నకిలీ పేపర్ కప్పుల్లో ప్రమాదకరమైన హైడ్రోఫోబిక్ లేయర్ ఉంటోంది. ఈ రెండింటికీ తేడాను స్పష్టంగా తెలుసుకోవచ్చు. ఒరిజినల్ పేపర్ కప్పును చింపి చూస్తే, దాన్లో తెలుగు 'బ' అక్షరం పారదర్శకంగా కనిపిస్తుంది. నకిలీ కప్పుల్లో ఇది ఉండదు.**



ప్రొడక్షన్ పరిమితి పెంచితే ఇంతకంటే తక్కువ ధరకే కప్పులను విక్రయించవచ్చనే ఆలోచన కూడా ఉంది. అందుకోసం ప్రస్తుతం ఎ.పి ఫుడ్ ప్రాసెసింగ్, కెనరా బ్యాంకుల సహకారంతో వ్యాపారాన్ని విస్తరించే ఆలోచనలో ఉన్నాను. నెయ్యి, గోధుమ పిండిలను కలిపి ఎడిబుల్ కప్స్ తయారు చేసే ప్రయత్నంలో ఉన్నాం. త్వరలో ఒంగోలు, విజయవాడల్లో స్టాక్‌పాయింట్లను ఏర్పాటు చేయబోతున్నాం.

**– గోగుమళ్ల కవిత**

# నిజామాబాద్ జిల్లాకు స్త్రీనిధి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు

నిజామాబాద్ జిల్లా స్త్రీ నిధి క్రెడిట్ ప్రణాళిక 2021-22 సంవత్సరానికి గాను రుణాల రికవరీలో 104 శాతం సాధించినందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా జిల్లాకు లభించిన ఉత్తమ అవార్డును డీఆర్డీవో పీడీ చందర్ నాయక్ అందుకున్నట్లు డీఆర్డీవో సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని పీడీ చందర్ నాయక్ సంతోషంగా వ్యక్తపరిచారు.



మంత్రి ఎర్రబెల్లి దయకర్‌రావు చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న డీఆర్‌డీవో పీడీ చందర్ నాయక్

స్త్రీనిధి రుణాల వితరణ గ్రామ సమాఖ్యలు రుణాలు పొందిన స్వయం సహాయక సంఘాలు 13,827, స్త్రీనిధి రుణాలు పొందిన వారు 41,209 సభ్యులు స్త్రీనిధి నుంచి రుణాలు 9.40 కోట్లు అందించడం జరిగిందని, ఇందులో ప్రత్యేక జీవనోపాధిలకు 1008 మందికి 2020-21, 2021-22 సంవత్సరం వరకు ఎలక్ట్రికల్ ఆటో ట్రాలీ ఇవ్వడంతో పాటు 15 మందికి 75 వేల చొప్పున 11,25 లక్షల రుణం ఇవ్వడంతో పాటు నాటు కోడి పిల్లల పెంపకానికి 14 మందికి పెరటి కోళ్లు 42 లక్షల రుణం జెనరిక్ మెడికల్ దుకాణాలపై రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా స్త్రీనిధి ద్వారా రుణాలు మంజూరు చేసి 104 శాతం రుణాల రికవరీ సాధించడం పట్ల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు పంచాయతీ రాజ్ సెక్రటరి సందీప్ కుమార్ సుల్తానీయ స్త్రీనిధి ఎండీ విద్యాసాగర్‌లు హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఈ అవార్డును అందజేశారని అన్నారు. అందరి సహకారంతోనే స్త్రీనిధి రుణాల రికవరీ 104 శాతం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ■

## గాడిద పాల జున్నుకు భలే గిరాకీ !

మీరు ఇప్పటి వరకు చాలాసార్లు పన్నీర్ (జున్ను) తినే వుంటారు. అయితే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పన్నీర్ గురించి మీకు తెలుసా? పులే ఛీజ్ అని పిలిచే ఈ అత్యంత ఖరీదైన పన్నీరు గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఈ పన్నీర్ ధర సుమారు 800 నుండి 1000 యూరోలు. అంటే కిలో రూ. 80,000 నుండి 82,000. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన జ్‌గా గుర్తింపు పొందింది. అయితే ఈ పన్నీర్ ఎందుకు ఇంత ఖరీదు అనే దానికి ఇప్పుడు సమాధానం తెలుసుకుందాం.

ఈ పన్నీరు గాడిద పాలతో తయారవుతుందని తెలిస్తే ఎవరైనా ఆశ్చర్యపోతారు. సెర్బియాలో కనిపించే ప్రత్యేక జాతి గాడిద 'బాల్కన్' పాలతో ఈ పన్నీరు తయారవుతుంది. ఈ ప్రత్యేకమైన 'పూలే ఛీజ్' ప్రతి దేశంలో ఉత్పత్తి చేయరు. ఇది సెర్బియాలోని 'జసవికా స్పెషల్ నేచర్ రిజర్వ్'లో మాత్రమే ఉత్పత్తి అవుతుంది.

దీనిని తయారు చేయడానికి 60 శాతం బాల్కన్ గాడిద పాలు, 40 శాతం మేక పాలు ఉపయోగిస్తారు. తరువాత దానిని ప్రాసెస్ చేసి పన్నీరు తయారు చేస్తారు. ఈ విధంగా ఒక కిలో పన్నీరు తయారు చేయడానికి దాదాపు 25 లీటర్ల బాల్కన్ గాడిద తాజా పాలు అవసరం అవుతుంది. ఈ ఛీజ్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఆహారాలలో ఒకటిగా పేరుగాంచింది. ■

# నేల ఆరోగ్యం - ఉత్పాదకత పెంపుదల

ఆరోగ్యంగా ఉన్న నేలకు ప్రతికూల పరిస్థితులను తట్టుకునే బలం ఉంటుంది
నేల ఆరోగ్యంగా ఉండాలంటే, అందులో తగినంత సేంద్రియ పదార్థం ఉండాలి

## చేపట్టే పనులు



లోతుగా దుక్కులు దున్నడం



మల్చింగ్



పొలంలో పచ్చి రొట్ట ఎరువు సాగు



వైవిధ్య పంటల సాగు



చెరువు మట్టి చల్లడం



పంటలమార్పిడి



జీవ ఎరువుల వాడకం



నాణ్యమైన విత్తనాల వాడకం

NABARD

MAHILA SADHIKARATHA
Publication Date: 01-05-2023 ; Posting Date: 05 & 06-05-2023

RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2021-23




వరంగల్లులో 'సహవికాస' సదస్సులో ప్రసంగిస్తున్న శ్రీ సి ఎస్ రెడ్డి ...
సదస్సుకు హాజరైన పొదుపు సంఘాల మహిళలు



హైదరాబాద్ ఏపిమాస్ కార్యాలయంలో ఎస్ హెచ్ జి సభ్యులతో
సి డి ఎం ఏ డాక్టర్ సత్యనారాయణ





అవగాహన పర్యటనలు; కురబలకోట, వాల్మీకిపురం, మదనపల్లి, నిమ్మనపల్లి రైతులు టింబక్టు లో ;
తవనంపల్లి, గుడిపాల, పలమనేరు రైతులు వి కోటలో జరిపిన అవగాహన పర్యటన దృశ్యాలు



జనగావ్ రైతు వికాస ఫెడరేషన్ ట్రక్కును
సమకూర్చుకున్న సందర్భంగా ....



చిత్తూరులో మామిడి రైతుల సమావేశంలో
కలెక్టర్ ప్రభృతులు



అనంతపురంలో నాబార్డ్ ఎఫ్ పి ఓల
ప్రతినిధులకు శిక్షణ




హైదరాబాదులో పోషకాహారం ప్రాజెక్ట్ భాగస్వాముల సమావేశం



శ్రీకాకుళంలో వాష్ జిల్లా స్థాయి సదస్సు

To ADDRESS



ఉత్తమ పనితీరుతో స్త్రీనిధి అవార్డు పొందిన
ఇందూరు జిల్లా సమాఖ్య

బట్వాడా కాకపోతే దయచేసి
ఈ చిరునామాకు తిప్పిపంపండి

ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్,
డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089